# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

20.01.2026 మంగళవారం Tuesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 193 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ.2.00 | Published from : Hyderabad Circulated to : Telangana









## మేడారంలో గద్దెల పునఃప్రారంభం

### కుటుంబంతో కలిసి పాల్గొన్న సీఎం రేవంత్

**ములుగు, జనవరి 19:** మేడారంలో గద్దెలు, ఆలయ ప్రాంగణాన్ని సీఎం రేవంత్‌రెడ్డి పునఃప్రారంభించారు. అనంతరం తన కుటుంబంతో కలిసి వనదేవతలు సమ్మక్క, సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మనవడితో కలిసి నిలువెత్తు బంగారాన్ని సీఎం సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా గద్దెల ప్రాంగణంలో పైలాన్‌ను రేవంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు కోమటిరెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ మేయర్ సుధారాణి ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సిఎం మేడారం రాక సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.





## భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు

### స్వయంగా వెళ్లి స్వాగతించిన ప్రధాని

- ఇరాన్ సంక్షోభం వేళ.. భారత్‌లో పర్యటన..

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ఇండియా పర్యటనపై ప్రపంచ వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. కేవలం రెండు గంటల పర్యనట లో భాగంగా సోమవారం ఇండియా చేరుకోగా, ఏకంగా ప్రోటోకాల్ బ్రేక్ చేసి ప్రధాని మోదీ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి ఆహ్వానించారు. ఇద్దరు నేతలు కౌగిలింతలు ఇచ్చుకుంటూ.. శుభాకాంక్షలు చెప్పుకుంటుండటం చూస్తుంటే దేశాల మధ్య ఉన్న వ్యక్తిగత బంధం ఏంటో స్పష్టంగా అర్థమవుతోంది. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య, ఇంధన, ప్రాంతీయ భద్రతలో భాగంగా ఇది చాలా ప్రాముఖ్యతతో కూడుకున్నదిగా రాజకీయ విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు.

4



## మరోసారి వార్తల్లో సత్యం కంప్యూటర్స్ స్కామ్



**హైదరాబాద్, జనవరి 19:** భారతదేశ ఆర్థిక చరిత్రలోనే అతిపెద్ద కార్పొరేట్ మోసాల్లో ఒకటిగా పేరుగాంచిన సత్యం కంప్యూటర్స్ స్కామ్ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ స్కామ్‌కు సంబంధించిన జన్వాడ భూముల వ్యవహారం చర్చనీయాం శంగా మారింది. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న విలువైన భూములు, ముఖ్యంగా జన్వాడ ప్రాంతంలోని ల్యాండ్స్, సత్యం స్కామ్‌లో భాగంగా అక్రమంగా కొనుగోలు చేశారనే ఆరోపణలు చాలా కాలంగా ఉన్నాయి.

మిగతా 2 లో



- జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు విచారణ
- సత్యం రాజుతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు

4

## బీజేపీ నూతన అధ్యక్షుడిగా నితిన్



- ఆయనకు మద్దతుగా నామినేషన్లు
- పోటీలో ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవం
- నేడు ప్రముఖుల సమక్షంలో ప్రమాణ స్వీకారం

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్ష పదవి కోసం జరిగిన ఎన్నికలో ఆయనొక్కరే నామినేషన్ వేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైంది. నేడు(మంగళవారం) బీజేపీ 12వ జాతీయ అధ్యక్షుడిగా ఆయన పదవి బాధ్యతలు స్వీకరించనున్నారు.

4



## ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్చు

- ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా.. 81 పైలట్ ప్రాజెక్టులు
- బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2



## మున్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌చార్జులు

ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్‌కు ఉత్తమ్

2

## నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

- అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు
- పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న

వివరాలు 3వ పేజీలో






## ఉన్నతాధికారులకు లంచాలు

- మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రాకు సీబీఐ షాక్
- కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కాపీని విడుదల

2

## పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు

- ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ప్రారంభం



2



## నాగోబా జాతర ప్రారంభం

- వేలాదిగా తరలివచ్చిన ఆదివాసీలు
- నాగోబా జాతరలో ఎంపీ నగేశ్ పూజలు

2



## పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

తెలంగాణ హైకోర్టు విచారణ..

ఫిబ్రవరి 25కు వాయిదా

2

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI
కరీంనగర్ | మంగళవారం 20 జనవరి 2026



# పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలొద్దు

## తెలంగాణ హైకోర్టు విచారణ.. ఫిబ్రవరి 25కు వాయిదా

**హైదరాబాద్, జనవరి 19:** కాళేశ్వరం పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కాళేశ్వరంలో జరిగిన అక్రమాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టును సవాలు చేస్తూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె జోషి, సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారం హైకోర్టు విచారణ జరిపింది. కేసీఆర్, హరీష్ రావ్ తరఫున సుప్రీం కోర్టు సీనియర్ కౌన్సిల్ సుందరం వాదనలు వినిపించారు. ఈ కేసుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే కౌంటర్ దాఖలు చేసింది. ప్రభుత్వ కౌంటర్‌కు పిటిషనర్లు రిప్లై ÷ల్ చేశారు. రిప్లైకు ప్రభుత్వం రిటన్ సబ్మిషన్ ఇచ్చేందుకు సమయం కావాలని హైకోర్టును అడ్వకేట్ జనరల్ కోరారు. ఫిబ్రవరి 20లోపు లిఖితపూర్వకమైన సబ్మిషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు.. తదుపరి విచారణను ఫిబ్రవరి 25కు వాయిదా వేసింది. అప్పటి వరకు పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

# ఉన్నతాధికారులకు లంచాలు సుశీ ఇన్‌ఫ్రాకు సీబీఐ షాక్

**న్యూఢిల్లీ, జనవరి19:** తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీకి సీబీఐ షాకిచ్చింది. కాంట్రాక్టు పనుల కోసం ప్రభుత్వ ఉద్యోగులకు లంచం ఇస్తూ సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ అడ్డంగా దొరికిపోయింది. ఈ సుశీ ఇన్‌ఫ్రా లంచాల బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దాంతో సుశీ ఇన్‌ఫ్రా నేరపూరిత కుట్రకు పాల్పడిందంటూ ఢిల్లీ సీబీఐ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.సీబీఐ నమోదు చేసిన ఆ ఎఫ్ఐఆర్‌లో మంత్రి కోమటిరెడ్డి కుటుంబానికి చెందిన సుశీ ఇన్‌ఫ్రా కంపెనీ ఎ-15 గా ఉన్నది. సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్‌కు భారీగా లంచాలు ఇచ్చినట్టు సీబీఐ విచారణలో బయటపడింది. నార్త్ ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వేలోని పనుల కోసం అధికారులకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు ఇచ్చినట్లు గుర్తించింది.సెక్షన్ ఇంజనీర్ సంతోష్ కుమార్ అకౌంట్లలో దాదాపు రూ.1 కోటి వరకు సుశీ ఇన్‌ఫ్రా లంచాలు జమచేసినట్లు తేలింది. దీన్ని సీబీఐ ఆధారాలతో సహా బయటపెట్టింది. కేసుకు సంబంధించి ఎఫ్ఐఆర్ కాపీని విడుదల చేసింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు సిట్ నోటీసులు

## నేడు విచారణకు హాజరు కావాలని ఆదేశం

**హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ రాష్ట్ర ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ నోటీసులు ఇచ్చింది. మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని హరీష్ రావుకు పంపిన నోటీసుల్లో పేర్కొంది. ఈ కేసులో ఇతర నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా హరీష్ రావుకు సిట్ నోటీసులు పంపించింది. ఇటీవల ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్ రావు విచారణపై దర్యాప్తు సంస్థను సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఇప్పటికే రెండు వారాల కస్టడీకి అనుమతించామని, ఇంకెంత కాలం విచారణ కొనసాగిస్తారని ప్రశ్నించింది. ఈ కేసులో విచారించడానికి ఇంకా ఏమి మిగిలి ఉందని ప్రశ్నించింది. ప్రభాకర్ రావు విచారణను త్వరగా పూర్తి చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

# స్పీకర్‌పై బీజేపీ కోర్టు ధిక్కరణ కేసు

## నోటీసులు జారీ చేసిన సుప్రీం

**హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డ ప్రసాద్‌కు సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ వ్యాజ్యం దాఖలు చేయడంతో సర్వోన్నత న్యాయస్థానం ఆ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసింది. అయితే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌పై సమాధానం చెప్పాలని స్పీకర్‌కు నోటీసులు ఇచ్చింది. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పును స్పీకర్ అమలు చేయలేదని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ వేశారు. దాంతో సమాధానం చెప్పాలంటూ స్పీకర్‌కు సంజయ్ కరోల్ ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. అదేవిధంగా మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను పాడి కౌశిక్‌రెడ్డి, కేటీఆర్ పిటిషన్‌లతో జతచేసింది. అన్ని పిటిషన్‌లపై కలిపి విచారణను ఫిబ్రవరి 6వ తేదీకి వాయిదా వేసింది.

# మంత్రి వివేక్‌ను అడ్డుకున్న భూ నిర్వాసితులు

**మంచిర్యాల, జనవరి 19:** జిల్లాలోని చెన్నూరు పట్టణంలో మంత్రి వివేక్ ను, అధికారులను భూ నిర్వాసితులు నిలదీశారు. నూతన ఏటీసీ అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవనానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన భూనిర్వాసితులు మాట్లాడుతూ ఏటీసీ భవన నిర్మిస్తున్న ప్రాంత భూములు తమవని తమకు కనీస సమాచారం లేకుండా భూములను ప్రభుత్వం లాక్కోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక దశలో కలెక్టర్ భూనిర్వాసితులపై మండిపడ్డారు, ఈ భూములన్ని ప్రభుత్వ భూములని, ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ప్రశ్నించారు. ఎవరికి డబ్బులు ఇచ్చారు. వాళ్లని అడగాలని మండిపడ్డారు.అదేవిధంగా చెన్నూరు పట్టణంలో చెన్నూరు మున్సిపాలిటీలోని పలు వార్డులలో అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభానికి వచ్చిన మంత్రికి మహిళలు నిలదీశారు. తమకు సంక్షేమ పథకాలు రావడం లేదంటూ మండిపడ్డారు. పట్టణంలో సరైన రోడ్లు, నాళాలు త్రాగునీటి వసతులు లేవని వివరించారు.



# ప్రతి ఇంటిని సోలార్ ఎనర్జీ కేంద్రంగా మార్పు

- ఆదాయంతో పాటు విద్యుత్ ఆదా.. 81 పైలట్ ప్రాజెక్టులు
- బోనకల్లులో ప్రారంభించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం, జనవరి 19:** రాష్ట్రంలో ఒక సరికొత్త సోలార్ విప్లవానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శ్రీకారం చుట్టారు. ఈ పథకం ప్రధాన ఉద్దేశం ప్రతి ఇంటిని ఒక విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమేనని అన్నారు. ఇకపై ప్రజలు విద్యుత్ శాఖకు బిల్లులు చెల్లించే రోజులు పోయి, విద్యుత్ శాఖే ప్రజలకు డబ్బులు చెల్లించే రోజులు వచ్చాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని రావినూతల గ్రామం సాక్షిగా దీనికి భట్టి శ్రీకారం చుట్టారు. తెలంగాణ ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం అత్యంత భారీగా నిధులను వెచ్చిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 81 గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేస్తుండగా, ఒక్క బోనకల్ మండల పరిధిలోనే 306 కోట్ల రూపాయలను కేటాయించారు. అందులోనూ రావినూతల గ్రామంలోని ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థల ఏర్పాటు కోసమే 24 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గమనార్హం. ఈ పథకం ద్వారా ప్రజలకు చేకూరే ఆర్థిక ప్రయోజనాలు అత్యంత ఆకర్షణీయంగా ఉన్నాయి. ప్రతి కుటుంబం తమ ఇంటిపై ఏర్పాటు చేసుకున్న సోలార్ ప్యానెళ్ల ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుని, తమ అవసరాలకు వాడుకోగా మిగిలిన కరెంటును ప్రభుత్వానికి విక్రయించవచ్చు. ఇలా విక్రయించిన ప్రతి యూనిట్‌కు ప్రభుత్వం రూ. 2.57 పైసల చొప్పున నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేస్తుంది. దీనివల్ల ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు 15 వేల రూపాయల వరకు విద్యుత్ ఆదా అవ్వడమే కాకుండా, అదనపు విద్యుత్ అమ్మకం ద్వారా మరో 5 వేల రూపాయల వరకు నగదు ఆదాయం లభిస్తుంది. అంటే ప్రతి ఏటా ఒక కుటుంబం సుమారు 20 వేల రూపాయల ఆర్థిక వెసులుబాటును పొందుతుంది. ఈ మొత్తాన్ని మహిళలు తమ పిల్లల చదువులకో లేదా ఇతర ఇంటి అవసరాలకో వాడుకోవచ్చని భట్టి విక్రమార్క సూచించారు. కేవలం గృహ వినియోగదారులకే కాకుండా, రైతులకు కూడా ఈ పథకం ద్వారా 'డబుల్ ధమాకా' లభించనుంది. పొలాల్లోని వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం తన సొంత ఖర్చుతో సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేస్తుంది. పంట లేని సమయంలో లేదా మోటార్లు వాడనప్పుడు కూడా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం కలుగుతుంది. అంతేకాకుండా, ఈ సోలార్ ప్యానెళ్లను ఎనిమిది అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయడం వల్ల వాటి కింద ఒక పక్కా షెడ్డు లాంటి వసతి ఏర్పడుతుంది. అక్కడ రైతులు పశువులను కట్టుకోవడానికి, వ్యవసాయ పరికరాలు దాచుకోవడానికి లేదా మధ్యాహ్న సమయంలో విశ్రాంతి తీసుకోవడానికి వీలుంటుంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా 'గ్రీన్ ఎనర్జీ'ని ప్రోత్సహించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, రైతులు కూడా వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు పొలాల్లో చెత్తను కాల్చవద్దని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.



# పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు

- నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ప్రారంభించిన దామోదర

**హైదరాబాద్, జనవరి 19:** పేద ప్రజలకు అత్యాధునిక వైద్యాన్ని అందించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. పీపీపీ పద్ధతిలో తులసి థెరప్యూటిక్స్‌తో కలిసి స్టెమ్ సెల్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేశారు. నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ మాట్లాడారు. అమెరికాకు చెందిన తులసి థెరప్యుటిక్స్ సహకారంతో ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. ఒక పెద్ద వృక్షానికి విత్తనం ఎంత ముఖ్యమో.. మన శరీరానికి స్టెమ్ సెల్స్ అంతే ముఖ్యమని వివరించారు. స్టెమ్ సెల్స్ నుంచి కొత్త కణాలను, అవయవాలను తయారు చేయొచ్చని మంత్రి దామోదర్ రాజనర్సింహ వివరించారు. మన శరీరంలో ఏదైనా భాగం దెబ్బతిన్నప్పుడు భాగాన్ని రిపేర్ చేసే అద్భుతమైన శక్తి.. మూల కణాలకు ఉంటుందని వెల్లడించారు. మందులతో నయం కాని మొండి వ్యాధులను కూడా నయం చేయగలిగే శక్తి ఈ స్టెమ్ సెల్స్‌కు ఉందని తెలిపారు. క్యాన్సర్, రక్త సంబంధిత వ్యాధులు, తలసేమియా వంటి జబ్బులతో బాధపడేవారికి ఈ చికిత్స సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. ఆయా వ్యాధుల వల్ల శరీరంలో దెబ్బతిన్న కణజాలాన్ని మళ్లీ కొత్తగా సృష్టించేందుకు ఈ చికిత్స ఉపయోగపడుతుందని వెల్లడించారు. ప్రస్తుతం స్టెమ్ సెల్ చికిత్స కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లోనే అందుబాటులో ఉందని... అది కూడా లక్షల రూపాయల ఖర్చుతో కూడుకున్న పని అని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సామాన్యులకు కూడా అత్యాధునిక వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో నిమ్స్‌లో స్టెమ్ సెల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రస్తుతం ఈ ల్యాబ్‌లో స్టెమ్ సెల్స్‌పై లోతైన పరిశోధనలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. పరిశోధనల ఫలితంగా, భవిష్యత్తులో నిమ్స్‌లోనే పేషెంట్లకు అతి తక్కువ ఖర్చుతో స్టెమ్ సెల్ థెరపీ అందించగలుగుతామని తెలిపారు. త్వరలోనే ఈ ల్యాబ్ రీసెర్చ్ ఫలాలు ప్రజలకు అందుతాయని మంత్రి పేర్కొన్నారు.



# మహాపూజతో నాగోబా జాతర ప్రారంభం


**ఆదిలాబాద్, జనవరి 19:** ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ నాగోబా జాతర ఆదివారం అర్ధరాత్రి మహాపూజతో అట్టహాసంగా ప్రారంభమైంది. ఆదివాసీ సంప్రదాయ రీతిలో సన్నాయి మోతలు, డోలు వాయిద్యాలు, దివిటీల కాంతుల మధ్య మెస్రం వంశీయులు.. నాగోబాను గంగా జలంతో అభిషేకిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ నాగోబాను దర్శించుకుని పూజలు చేశారు. జాతర సందర్భంగా పోలీసులు ప్రత్యేక భద్రత ఏర్పాట్లు చేశారు. దర్శనానికి భారీగా భక్తులు తరలివస్తున్నారు.నాగోబా జాతర.. ఆసియాలోనే రెండో అతిపెద్ద గిరిజన జాతరగా ఖ్యాతి గాంచింది. పుష్యమాసంలో నెలవంక కనిపించిన అనంతరం మెస్రం వంశీయులు.. ఈ నాగోబా జాతరకు శ్రీకారం చుడతారు. డిసెంబర్ 30న మెస్రం వంశీయులు కేస్లాపూర్ నుంచి పాదయాత్రగా హస్తినమడుగుకు చేరుకొని.. అక్కడ సేకరించిన పవిత్ర గంగాజలంతో కేస్లాపూర్ చేరుకున్నారు. ఆ గంగాజలంతో ఆదివారం అర్ధరాత్రి ఆదిశేషుడికి అభిషేకం చేసి మహాపూజలు నిర్వహించడం ద్వారా ఈ జాతరను ప్రారంభించారు.నాగోబా మహాపూజతో ఆదివారం ప్రారంభమైన జాతర.. ఈనెల 23వ తేదీ వరకూ కొనసాగనుంది. ఈ జాతరలో భాగంగా 20న పెర్సపేన్, బాన్ పేన్ పూజలు, 22న నాగోబా దర్బార్ నిర్వహించనున్నారు. 23న బేతాల్ పూజ, మండగాజాలింగ్ పూజలతో నాగోబా జాతర ముగియనుంది. ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకండా సరిహద్దు రాష్ట్రాల నుంచీ అధిక సంఖ్యలో భక్తులు భారీగా తరలి రానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.



# మరోసారి వార్తల్లో సత్యం కంప్యూటర్స్ స్కామ్

మొదటి పేజీ తరువాయి

సత్యం కంప్యూటర్స్ ద్వారా దారి మళ్లించిన నిధులను వినియోగించి ఈ భూములు కొనుగోలు చేశారని ఈడీ దర్యాప్తులో తేలింది. సీబీఐ గతంలో చేసిన విచారణలో కొన్ని అంశాలు వెలుగులోకి వచ్చినప్పటికీ, హైదరాబాద్ చుట్టుపక్కల వందల ఎకరాల భూముల వివరాలు పూర్తిగా బయటపడలేదని ఈడీ అధికారులు తెలిపారు. జన్వాడ ల్యాండ్స్ వ్యవహారం రాజకీయ, వ్యాపార వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ఈ భూముల కొనుగోలు పెద్ద సంచలనం సృష్టించింది.సత్యం కంప్యూటర్ స్కామ్‌లో జన్వాడ భూములపై నాంపల్లి ప్రత్యేక కోర్టు సోమవారం విచారణ చేపట్టింది. జన్వాడ ల్యాండ్ కేసులో సత్యం రాజు, నందిని రాజు, తేజ రాజులతో పాటు 213 మందికి న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ వ్యవహారంలో ఈడీ అధికారులు కౌంటర్ దాఖలు చేయాలని నాంపల్లి ప్రత్యేక కోర్టు ఆదేశించింది. ఈ కేసులో తాజాగా.. అభినవ్ అనే వ్యక్తి కీలకంగా మారాడు. జన్వాడ భూముల వ్యవహారంపై తనకు తెలిసిన విషయాలను కోర్టు ముందు వెల్లడించేందుకు సిద్ధంగా ఉన్నానంటూ అభినవ్ నాంపల్లి ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. తాను ఈ స్కామ్‌లో జరిగిన అసలు విషయాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నానని, సాక్షిగా వాంగ్మూలం ఇవ్వడానికి అవకాశం ఇవ్వాలని కోరాడు. ఈ నేపథ్యంలో ఈ కేసును మరింత సమగ్రంగా తీసుకెళ్లే అవకాశముందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. అభినవ్ వాంగ్మూలం కొత్త ఆధారాలను బయటపెట్టే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటివరకు తెలియని బినామీ లావాదేవీల వివరాలు, రాజకీయ, వ్యాపార సంబంధాల వంటి కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. కోర్టు ఆయనను సాక్షిగా అనుమతిస్తే, కేసు దిశ పూర్తిగా మారే అవకాశం ఉంది. జన్వాడ భూముల కేసును ఈడీ అధికారులు సీరియస్‌గా తీసుకుని విచారణ చేస్తున్నారు. సత్యం రాజు(రామలింగ రాజు), నందిని రాజు, తేజ రాజుతో పాటు మొత్తం 213 మందికి నాంపల్లి ప్రత్యేక కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల ద్వారా అక్రమ ఆస్తుల వివరాలు, భూముల కొనుగోలు విధానం, నిధులు తదితర అంశాలపై వివరణ ఇవ్వాలని ఈడీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. సత్యం కంప్యూటర్స్ స్కామ్‌పై గతంలో సీబీఐ విస్తృతంగా విచారణ చేసింది. ఆ విచారణలో నిధుల దారి మళ్లింపు, తదితర అంశాలు బయటపడ్డాయి. అయితే.. అప్పట్లో భూముల కొనుగోలు అంశం పూర్తిస్థాయిలో వెలుగులోకి రాలేదని ఈడీ అధికారులు చెబుతున్నారు. హైదరాబాద్ పరిసరాల్లో వందల ఎకరాల భూములు ఈడీ విచారణలో అత్యంత కీలకంగా మారాయి. హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీగా భూములు కొనుగోలు చేసినట్లు ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ భూముల విలువ ప్రస్తుతం.. వేల కోట్ల రూపాయలకు చేరినట్లు ఈడీ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ అంశంపై 2014లో ఈడీ మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. సత్యం స్కామ్ ద్వారా అక్రమంగా సంపాదించిన డబ్బును రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టడం, బినామీ పేర్లతో భూములు కొనుగోలు చేయడం షెల్ కంపెనీల ద్వారా లావాదేవీలు నిర్వహించడం వంటి అంశాలపై ఈడీ కేసు నమోదు చేసింది. ఇప్పుడు అదే కేసులో భాగంగా జన్వాడ భూ వ్యవహారం మళ్లీ తెరపైకి వచ్చింది.



# నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణ

- అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోరు
- పోలీస్ అధికారులకు హరీష్ రావు సూటి ప్రశ్న



**హైదరాబాద్, జనవరి 19:** నైనీ బొగ్గు గనుల టెండర్లపై సీబీఐ విచారణకు ఆదేశించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. భాజపా, కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలను పక్కన పెట్టి వాటాల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. ఔట్ సోర్సింగ్ సీఎంకు.. అసలైన కాంగ్రెస్ వాదులకు మధ్య వార్ నడుస్తోందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకుల అరాచకాలపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. వ్యాపారులను తుపాకులతో బెదిరించి, కమిషన్లు వసూలు చేస్తున్నారని మంత్రి కొండా సురేఖ కుమార్తె చెప్పిందని గుర్తుచేశారు. సీఎం సన్నిహితుడు రోహిన్ రెడ్డి బెదిరించాడని మంత్రి కుమార్తె చెప్పిందని తెలిపారు. అలంపూర్‌లో రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఏఐసీసీ నేత ఎమ్మెల్యే సంపత్ కుమార్ రూ.8 కోట్లు కావాలని కాంట్రాక్టర్లను బెదిరించాడని తెలిపారు. ఈ ఘటనపై స్వయంగా కాంట్రాక్టరే వచ్చి ఫిర్యాదు చేశాడని.. అయినా ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. దీనిపై సిట్ ఏది అని నిలదీశారు. జర్నలిస్టులను వేధించడానికి సిట్‌లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులను వేధించడానికి సిట్‌లు, కమిషన్లు ఏర్పాటు చేస్తున్నారని.. మరి సంపత్ మీద సిట్ ఉండదా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖాకీ బుక్ అందరికీ సమానమే అని నీతులు చెప్పారు కదా.. ఇప్పుడు ఏమైందని డీజీపీ శివధర్ రెడ్డిని ప్రశ్నించారు. మీ ఖాకీ బుక్‌ను కాకి ఎత్తుకుపోయిందా అని ఎద్దేవా చేశారు. జర్నలిస్టులను బెదిరించిన సీపీ సజ్జనార్ రూల్ బుక్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వచ్చిందని చెబుతున్నారని హరీశ్‌రావు అన్నారు. రేవంత్ రెడ్డికి తెల్వకుండా సిట్ వస్తే ముఖ్యమంత్రిగా ఫెయిల్ అయినట్లే కదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రికి తెలియకుండా సిట్ ఎలా వస్తుందని నిలదీశారు. రాష్ట్ర అడ్మినిస్ట్రేటర్ అయిన సీఎం ఏం చేస్తున్నాడని అడిగారు. ఇకపోతే బీఆర్ఎస్ జెండాలను కూల్చాలని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ధ్వజమెత్తారు. బిడ్డా రేవంత్! బీఆర్ఎస్ జెండా గద్దెల జోలికొస్తే.. నీ గద్దె కూలడం ఖాయం, జాగ్రత్త అని హెచ్చరించారు. బీఆర్ఎస్ గద్దెలను కూల్చితే దుమ్ము.. దుమ్ము అయిపోతావ్ అని వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ ప్రజల గుండెల్లో పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. హౌలా మాటలు బంద్ పెట్టి.. ముందు ఆరు గ్యారంటీలు అమలు చేయాలని హితవు పలికారు. కేబినెట్‌లో రైతుబంధు, ఎరువులు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చ జరగలేదని హరీశ్‌రావు తెలిపారు. 20 లక్షల విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి ఆటలాడుకుంటున్నాడని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ అప్పటి సీఎం అంజయ్యను అవమానించారని, ఆ అవమానంతోనే టీడీపీ ఆవిర్భవించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ భూస్థాపితం కావాలనే టీడీపీని నెలకొల్పారని తెలిపారు. కాంగ్రెస్ భూస్థాపితం చేయడానికి గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఎన్టీఆర్ పోరాడాడని పేర్కొన్నారు. ఎన్టీఆర్‌కు మనశ్శాంతి కలగాలంటే కాంగ్రెస్ భూస్థాపితం కావాలన్నారు. ఎన్టీఆర్ గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదనే స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి టీడీపీ గురించి మాట్లాడుతున్నాడంటే బీజేపీతో అక్రమ సంబంధం ఉన్నట్టే కదా అని ప్రశ్నించారు.

### సిరిసిల్ల పవర్‌లూమ్‌పై కేంద్రం వివక్ష

సిరిసిల్ల మెగా పవర్ లూమ్ క్లస్టర్ మంజూరు విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్దేశపూర్వక జాప్యం , వివక్షాపూరిత వైఖరిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కె. తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర టెక్స్‌టైల్స్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు లేఖ రాశారు. సిరిసిల్లలో మెగా పవర్ లూమ్ క్లస్టర్ ఏర్పాటు డిమాండ్ నిన్న మొన్నటిది కాదని, గత పదేళ్లుగా తాము నిరంతరాయంగా పోరాడుతున్నామని గుర్తు చేశారు. తెలంగాణ అంటే కేంద్రానికి ఎందుకంత కక్ష? అని ప్రశ్నించారు.



# ముని్సిపల్ ఎన్నికలకు కాంగ్రెస్ ఇన్‌చార్జులు

**ఆదిలాబాద్‌కు సుదర్శన్ రెడ్డి, నిజామాబాద్‌కు ఉత్తమ్**

**హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలను అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులను నియమిస్తూ కాంగ్రెస్ నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ వారీగా ఆయా మంత్రులకు ఇన్‌ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది. 15 నియోజకవర్గాలకు గానూ 15 మంది మంత్రులు ఇన్‌ఛార్జ్‌లుగా బాధ్యతలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. సంబంధిత రిజర్వేషన్లు ఇప్పటికే ఖరారయ్యాయి. త్వరలో నోటిఫికేషన్ వెలువడే అవకాశముంది. ఫిబ్రవరి మొదటి లేదా రెండో వారంలో ఎన్నికలు జరగనున్నట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికల ఇన్‌ఛార్జ్‌లుగా మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. అయితే ఆదిలాబాద్‌కు మాత్రం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని ఇన్‌ఛార్జ్‌గా నియమించారు. ఈ క్రమంలో నిజామాబాద్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి నియమితులయ్యారు. మల్కాజిగిరి – కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, చేవెళ్ల–దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కరీంనగర్–తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం–కొండా సురేఖ, మహబూబాబాద్ – పొన్నం ప్రభాకర్, మహబూబ్‌నగర్ – దామోదర రాజనరసింహ, జహీరాబాద్ – అజారుద్దీన్ మెదక్ – వివేక్ వెంకటస్వామి, నాగర్‌కర్నూల్ – వాకిటి శ్రీహరి, నల్గొండ – అడ్లూరి లక్ష్మణ్ కుమార్ భువనగిరి – సీతక్క, వరంగల్ – పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పెద్దపల్లి – జూపల్లి కృష్ణారావులను నియమిచారు. తమ పరిధిలోని మున్సిపాలిటీల్లో గెలుపే లక్ష్యంగా వీరు కృషి చేయాల్సి ఉంటుంది.

# ఉన్నావ్ దోషి కుల్దీప్ సింగ్‌కు చుక్కెదురు

**శిక్ష నిలిపివేత పిటిషన్ తోసిపుచ్చిన ఢిల్లీ కోర్టు**

**న్యూఢిల్లీ, జనవరి 19:** ఉన్నావ్ అత్యాచార బాధితురాలి తండ్రి కస్టోడియల్ డెత్ కేసులో దోషిగా తేలి 10 ఏళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్న బీజేపీ బహిష్కృత నేత కుల్దీప్ సింగ్ సెంగర్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో పదేళ్ల శిక్షను నిలిపివేయాలంటూ దాఖలు చేసిన ఆయన పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. శిక్షలో ఉపశమనం కల్పించేందుకు సరైన కారణాలు లేవని జస్టిస్ రవీందర్ పేర్కొన్నారు. తదుపరి విచారణను ఫిబ్రవరి 3కు వాయిదా వేశారు. ఉన్నావ్ అత్యాచారం కేసులో కుల్దీప్ సెంగర్ దోషిగా తేలి జీవితఖైదు అనుభవిస్తున్నారు. ఇటీవల ఈ శిక్షను నిలిపివేస్తూ ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. అంతేకాదు షరతులపై బెయిల్ కూడా ఇచ్చింది. అయితే.. ఈ తీర్పుపై సీబీఐ అధికారులు, బాధితురాలి తరఫు న్యాయవాదులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దాంతో శిక్ష నిలిపివేతపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. కస్టడీ నుంచి విడుదల చేయవద్దని పోలీసుశాఖను ఆదేశించింది. 2017లో కుల్దీప్ సింగ్ సెంగర్ ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఉన్నావ్ ప్రాంతానికి చెందిన ఓ మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారానికి పాల్పడ్డాడు. 2018 ఏప్రిల్‌లో ఆమె తండ్రి పోలీసు కస్టడీలో మృతిచెందాడు. 2019 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అత్యాచారం కేసు, సంబంధిత ఇతర కేసులను ఉత్తరప్రదేశ్‌లోని ట్రయల్ కోర్టు నుంచి ఢిల్లీకి బదిలీ చేశారు. సెంగర్‌కు అత్యాచారం కేసులో జీవిత ఖైదు, బాధితురాలి తండ్రి మృతి కేసులో పదేళ్ల జైలుశిక్ష పడింది.



# ఏసీబీ కేసుల నమోదులో రికార్డు

**డీజీ చారు సిన్హా**

**హైదరాబాద్, జనవరి 19:** తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ గతేడాది పనితీరుపై ఏసీబీ డీజీ చారు సిన్హా సమీక్ష నిర్వహించారు. గత 14 ఏళ్లలో లేని విధంగా కేసుల నమోదు చేశామని వెల్లడించారు. 2025 చివరి త్రైమాసికంలో రికార్డు స్థాయిలో కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. సిబ్బంది అప్రమత్తత, కృషిని అభినందనలు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులకు రివార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డీజీ మాట్లాడుతూ.. అవినీతిపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం పొందేలా నైతిక విలువలతో పనిచేయాలని, కేసుల నాణ్యత.. సాక్ష్యాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. దర్యాప్తులో సాంకేతిక వినియోగం పెంచాలని డీజీ ఆదేశించారు.

# వీధి కుక్కలను చంపడం దారుణం

**వాటికి జీవించే హక్కును హరిస్తారా ● సినీనటి రేణూదేశాయ్ ఆగ్రహం**



**హైదరాబాద్, జనవరి 19:** వీధి కుక్కలను చంపడంపై ప్రముఖ సినీనటి రేణూదేశాయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వీధి కుక్కల దాడుల పేరుతో వాటిని హతమార్చడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ భూమిపై ప్రతి జీవికీ జీవించే హక్కు ఉందని స్పష్టం చేస్తూ, కుక్కలను చంపడం దారుణమని ఆమె వ్యాఖ్యానించారు. వీధి కుక్కలపై ద్వేషంతో మాట్లాడుతున్న కొందరిపై రేణూ దేశాయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తున్నవారికి పిచ్చి పట్టిందంటూ ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల దాడులపై వస్తున్న విమర్శలపై ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. '100 కుక్కల్లో ఐదు కుక్కలు కరిస్తే మిగతా అన్నింటినీ చంపేయాలా?' అంటూ ప్రశ్నించారు. సమస్యకు పరిష్కారం హింస కాదని, సరైన నిర్వహణ, వ్యాక్సినేషన్ అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. 'కేవలం కుక్కల వల్ల మృతి చెందినవారివే ప్రాణాలా?' అంటూ ప్రశ్నించారు. రోడ్డు ప్రమాదాల్లో, దోమల వల్ల వచ్చే వ్యాధులతో చనిపోయిన వారి ప్రాణాలకు విలువ లేదా? అని ప్రశ్నిస్తూ, సమస్యలను సమగ్రంగా చూడాలని సూచించారు. వీధి కుక్కల హత్యలను ఖండిస్తూ.. 'ఈ భూమిపై ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది' అని స్పష్టం చేశారు. మనుషుల నిర్లక్ష్యం వల్లే చాలా సమస్యలు తలెత్తుతున్నాయని, జంతువులపై నింద వేయడం సరికాదని ఆమె పేర్కొన్నారు. కుక్కలను చంపడం దారుణమని, ఇది మానవత్వానికి మచ్చ అంటూ వ్యాఖ్యానించారు. చట్టపరంగా కూడా జంతువులను హతమార్చడం నేరమని గుర్తు చేశారు. ఈ అంశంపై మాట్లాడుతున్న సమయంలో మీడియా ప్రతినిధులతో జరిగిన వాగ్వాదంపై కూడా రేణూదేశాయ్ స్పందించారు. 'ఓ వ్యక్తి నన్ను ఉద్దేశించి మాట్లాడారని.. అందుకే ఆ వ్యక్తి గురించి మాట్లాడాల్సి వచ్చింది' అని స్పష్టం చేశారు. తాను ఎవరినీ అనవసరంగా అవమానించలేదని క్లారిటీ ఇచ్చారు. ఈ వివాదాన్ని రాజకీయ రంగుకు ముడిపెట్టడంపై రేణూదేశాయ్ అసహనం వ్యక్తం చేశారు. 'నాకు పాలిటిక్స్ ఇష్టం లేదని... నేను ఏ రాజకీయ పార్టీలోకి వెళ్లడం లేదు. నా వ్యాఖ్యలను రాజకీయ కోణంలో చూడొద్దు. అలానే నా వ్యక్తిగత జీవితాన్ని ఈ అంశానికి ముడిపెట్టకండి. నా పిల్లలను ఇందులోకి లాగొద్దు' అంటూ మీడియాకు రేణూదేశాయ్ విజ్ఞప్తి చేశారు.

# డీజీపీ స్థాయి అధికారి రాసలీలలు

**కార్యాలయంలోనే మహిళలతో ముద్దుముచ్చట**

**బయటపడ్డ వీడియోలు..విచారణకు ఆదేశం**



**బెంగళూరు, జనవరి 19 :** డీజీపీ ర్యాంక్ ఐపీఎస్ అధికారి రాసలీలలు బయటపడ్డాయి. తన కార్యాలయంలో మహిళలతో సన్నిహితంగా ఉన్న వీడియోలు బయటకు రావడంతో కర్ణాటకలో వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన దృశ్యాలపై దర్యాప్తు కొనసాగుతోందని.. అవి నిజమని తేలితే సదరు అధికారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వీడియోల్లో కర్ణాటక సీనియర్ పోలీసు అధికారి కె.రామచంద్రరావు తన కార్యాలయంలో పలువురు మహిళలతో సన్నిహితంగా ఉన్నట్లు కనిపిస్తోంది. డీజీపీ కార్యాలయంలోని సిబ్బంది ఈ దృశ్యాలను రహస్యంగా చిత్రీకరించినట్లు తెలుస్తోంది. విధి నిర్వహణ సమయంలో సీనియర్ అధికారి ఇలా ప్రవర్తించడంతో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వివాదం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య దృష్టికి వెళ్లడంతో ఘటనపై దర్యాప్తు చేసి, వివరణ ఇవ్వాలని సంబంధిత శాఖకు సూచించారు. అయితే సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలు నిజం కావని.. తన ఫొటోలను మార్ఫింగ్ చేశారని సీనియర్ పోలీసు అధికారి రామచంద్రరావు పేర్కొన్నారు. తనను ఉద్యోగం నుంచి తొలగించడానికి నా పైఅధికారులు ఉద్దేశపూర్వకంగా ఇలా చేశారని ఆరోపించారు. కాగా గతేడాది బంగారం అక్రమరవాణా కేసులో అరెస్టైన కన్నడ నటి రన్యారావుకు రామచంద్రరావు సవతి తండ్రి. అప్పట్లో బంగారం అక్రమ రవాణా కేసులో ఆయన పేరు వాడుకునే విమానాశ్రయాల్లో రన్యారావు భద్రతా తనిఖీలను తప్పించుకునేదని ఆరోపణలు వచ్చాయి.

# పార్టీ వ్యవహారాలపై కవిత వేగంగా అడుగులు

**పలువురు ప్రముఖులతో వరుస భేటీలు**

**వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్‌తో సమాలోచనలు**




**హైదరాబాద్, జనవరి 19:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర వేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. ఇప్పటికే ఆమె ఆ దిశగా కసరత్తు మొదలు పెట్టారు. బలమైన శక్తిగా తిరిగి వస్తానంటూ ఆమె మండలిలో భావోద్వేగ ప్రసంగం చేశారు. తెలంగాణ జాగృతినే పార్టీ మార్చి ముందుకు వెళ్లాలన్న సమాలోచనలు చేస్తున్నారు. సొంత పార్టీని స్థాపించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని ఆమె నిర్ణయించినట్లు తెలుస్తోంది. అందుకోసం ఆమె వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగా ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్‌తో కవిత వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. దాదాపు 60 రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రశాంత్ కిశోర్ హైదరాబాద్ వచ్చి.. కవితతో భేటీ అయినట్లు సమాచారం. సంక్రాంతి పండగ వేళ.. హైదరాబాద్‌లో కవిత, పీకేలు సమావేశమయ్యారని తెలుస్తోంది.. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల కోసం పార్టీ ఏర్పాటు.. తమ పార్టీని ప్రజలు ఓన్ చేసుకోవడం.. ప్రజల కోణంలో ఎలా పనిచేయాలనే అంశంతో పాటు వివిధ అంశాలపై ప్రశాంత్ కిశోర్‌తో కవిత సుదీర్ఘంగా చర్చించినట్లు సమాచారం. ఇక పార్టీ విధానాల రూపకల్పన కోసం ఇప్పటికే 50 కమిటీలతో కవిత అధ్యయనం చేయిస్తున్న సంగతి తెలిసిందే. తెలంగాణ స్వీయ రాజకీయ అస్తిత్వ పరిరక్షణ కోసం పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో కవిత వేగం పెంచిన విషయం విదితమే. ఇప్పటికే ప్రజల్లోకి వెళుతూ బిఆర్ఎస్‌ను దునుమాడుతున్నారు. తండ్రి కెసిఆర్ పాలనపై విమర్శలు గుప్పిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పైనా విమర్శలు చేస్తున్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమంలో తెలంగాణ జాగృతి సంస్థ అధ్యక్షురాలు కవిత క్రియాశీలక పాత్ర పోషించారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైంది. అదే సమయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో నాటి టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కవిత గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో అంటే.. 2019లో అదే స్థానం నుంచి మళ్లీ బరిలో దిగి.. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ చేతిలో ఆమె ఓటమి పాలయ్యారు. టీఆర్ఎస్ తరఫున కవితను శాసనమండలికి ఆ పార్టీ అధినేత కేసీఆర్ పంపారు. ఆ తర్వాత చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేశారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా కవిత ప్రజల్లోకి వెళ్లారు. జనం బాట పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తూ.. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలపై ప్రభుత్వాన్ని ఆమె నిలదీస్తున్న విషయం విదితమే. సొంత పార్టీ స్థాపించడం ద్వారా.. రానున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రముఖ రాజకీయ పార్టీలకు బలమైన పోటీగా నిలవాలని కవిత భావిస్తున్నారు. అందుకోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నారామె. ఈ నేపథ్యంలో ఇలా ప్రశాంత్ కిశోర్‌తో వరుస భేటీలు నిర్వహిస్తున్నారు. గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ తెలంగాణలో ముచ్చటగా మూడోసారి అధికారం చేపట్టాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భావించారు. అప్పట్లో ప్రశాంత్ కిశోర్‌తో కేసీఆర్ పలుమార్లు హైదరాబాద్‌లో సమావేశమయ్యారు. కానీ ఆ ఎన్నికల్లో తెలంగాణ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన సంగతి తెలిసిందే. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఈ క్రమంలో మళ్ళీ బిఆర్ఎస్‌కు అధజకారం కల్ల అని తెలిసిపోయింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన కవిత సొంత ఎజెండతా రాజకీయాలు సాగిస్తున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు లక్ష్యంగా పోరాటం చేస్తున్నారు.



## సంపాదకీయం

# అవినీతి బురదలో పాలకులు!

ప్రత్యేక తెలంగాణతో దగాపడ్డది ఇరు రాష్ట్రాల ప్రజలే అని నిత్యం చెప్పుకోవాల్సిందే. ఇక్కడ తెలంగాణ ప్రజలు, అక్కడ ఆంధ్రా ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. రాజకీయ నేతలు బాగుపడ్డారు. ఇంకా బాగుడడానికి కావాల్సిన ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేకించిం తెలంగాణలో పదేళ్ల పాలనా కాలంలో బీఆర్‌ఎస్ చేయని అవినీతి లేదు. చివరకు అప్పులు చేసి కుప్పగా మార్చారు. ఎదురుదాడి విమర్శలతో రాజకీయాలు నెరుపుతున్నారు. ఏపీలో కూడా జగన్ అరాచకీయం తారాస్థాయికి చేరింది. ఐదేళ్లలోనే ఎపి గందరగోళంలోకి నెట్టబడింది. ఇప్పుడు చేసిన అప్పులను తీర్చే బదులు ఇరు రాష్ట్రాల్లో మళ్లీ అప్పులు చేస్తున్నారే తప్ప ఆర్థిక క్రమశిక్షణ పాటించడం లేదు. తాజాగా తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు రెండేళ్లలోనే బీఆర్‌ఎస్‌ను మించి సాగుతున్నాయి. మంత్రులు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఎవరికి వారు సొంత ఖాతాలు తెరిచారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపై వచ్చిన ఆరోపణలు కంపు లేపాయి. దీంతో సింగరేణి నైనీ బొగ్గు టెండర్ల ప్రక్రియ రద్దయ్యింది. ఇక్కడే మరిన్ని అనుమానాలు కలుగుతున్నాయి. అవినీతి లేకుంటే టెండర్లు ఎందుకు రద్దు చేశారో చెప్పాలి. తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు నానాటికీ తీసికట్టు అన్నట్లుగా తయారయ్యాయి. నిత్యం బీఆర్‌ఎస్‌ను తిట్టిపోస్తూ వారు చేస్తున్నది కూడా అదే. నేటి వరకు ఒక్క విప్లవాత్మక నిర్ణం తీసుకోలేదు. రేషన్ కార్డులు ఇవ్వడం, సన్నబియ్యం పంపిణీ చేయడం, పెన్షన్లు ఇవ్వడం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం ఇదే అభివృద్ధిగా చూపుతున్నారు. ఇవి చూపి తప్పించుకుందామని అనుకున్నా..దందాల బాగోతం మంత్రుల మధ్య చిచ్చు రేపుతోంది. తమ శాఖల్లో ఏం జరుగుతుందో పరివీలించి పర్యవేక్షించే బాధ్యతను మంత్రులు మరిచిపోయారు. కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భట్టి విక్రమార్కల తీరు రాజకీయంగా చిచ్చు రేపుతోంది. అవినీతి చుట్టూ వీరి పాలన సాగుతోంది. మంత్రులపై బురదచల్లడాలు, అనుకూల మీడియాతో అవినీతి ఆరోపణలు, అధికారులపై వ్యక్తిత్వ హననాలు ప్రస్తుతం చర్చగా మారాయి. ముఖ్యనేత అనే గౌరవం లేకుండా కొండా సురేఖ కూతురు దారుణంగా దూషించారు. ఆమెకు దేవాదాయ శాఖలో ఏం జరుగుతుందో తెలుసుకునే వీలు పడడం లేదు. అలవీశాఖలో ఏం జరుగుతుందో తెలియదు. ఎన్ని దేవాలయాల భేములు అన్యాక్రాంతం అయ్యాయో, వాటిని ఎలా వెనక్కి తీసుకోవాలో కూడా తెలియడం లేదు. ఆమె మంత్రిగా ఉండడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. ఆమె ముందూ వెనకా ఆలోచించకుండా నాగార్జునపై నోరు పారేసు కున్నారు. తరవాత నాలిక కరుచుకున్నారు. ఒకవైపు కుమ్ములాటలు, కీచులాటలతో కాంగ్రెస్ చుక్కాని లేని నావలా తయారయ్యింది. అధికారం వస్తే కాంగ్రెస్‌కు పట్టాపగ్గాలు ఉండవన్న పాత నానుడిని నిజం చేస్తున్నారు. గోతులు తవ్వుకునే సంస్మృతి ఆ పార్టీలో ఎప్పటి నుంచో ఉన్నది. కాంగ్రెస్‌లో ఒకరు ఎక్కువ కాదు..ఒకరు తక్కువా కాదు. ఆధిపత్య కుమ్ములాటలో అందరూ అందరే అనే భావన ప్రజల్లో ఉన్నది. నీచ, నికృష్టపు, దిగజారుడు రాజకీయాల కోసం అల్లే కట్టుకథలు నన్నేం చేయలేవు అంటున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు సింగరేణి టెండర్లు రద్దు చేశారో చెప్పడం లేదు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మీద ఓ మీడియా సంస్థ ప్రసారం చేసిన అనైతిక కథనం వెనుక నిగ్గు లేఆల్సి ఉంది. సింగరేణి టెండరల్ వ్యవహారంలోనూ నిగ్గులేల్చాలి. పలువురు మంత్రులు అవినీతికి పాల్పడుతున్నారంటూ ఫిర్యాదులు వస్తున్నా ..ఎవరు పట్టించుకుంటారో..వారిని ఎవరు కంట్రోల్ చేస్తారనో కూడా తెలియని దుస్తితి నెలకొంది. మేడారం అభివృద్ధి పనుల టెండర్లకు సంబంధించి రూ.100 కోట్ల విలువైన కాంట్రాక్ట్ పనుల విషయంలో మంత్రులు పొంగులేటి, సురేఖ మధ్య విభేదాలు బట్టబయలయ్యాయి. మేడారం జాతర దేవాదాయ శాఖ పరిధిలోనిదని, పైగా తన జిల్లాకు చెందినదని, ఇందులో పొంగులేటి చొరబడి కాంట్రాక్టులు తన అనుచరులకు ఇప్పించుకున్నారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు, సీఎంకు సురేఖ ఫిర్యాదు చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ యజమాని కణతకు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ గన్ను గురిపెట్టిన వ్యవహారం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. బొగ్గుగని కోసం ఇద్దరు మంత్రులు కోట్లాడుకుం టున్నారని విమర్శలు చెలరేగాయి. కోట్ల విలువైన కాంట్రాక్టు పనులు దక్కించుకోవడానికి కోమటిరెడ్డి, భట్టి ఒకరిపై ఒకరు కత్తులు నూరుకుంటున్నారని చివరకు తేలింది. లాభదాయకమైన వ్యాపారం కోసం ఇద్దరు మంత్రులు తగువు పడుతున్నది ముమ్మాటికీ నిజం. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మీద ప్రసారమైన అనైతిక కథనం ఇందులో భాగమేనని తేలింది. దీంతో ఇద్దరి మధ్యన లొల్లితో అవినీతి మరింత బట్టబయలు అయ్యింది. ఏతావాతా కాంగ్రెస్ గత పాత వాసనలను వదులుకోవడం లేదు. అవినీతికి దూరంగా ఉండలేక పోతున్నది. బీఆర్‌ఎస్ పదేళ్ల అవినీతిపై విరుచుకు పడుతున్నవారు తము చేస్తున్నది గుర్తించడం లేదు. కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగిందన్న చందంగా కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం నడుస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే తెలంగాణ మరింత భ్రష్టు పోవడం ఖాయం. అభివృద్ధి పక్కకు పోయి, అప్పుల్లో మరింత కూరుకు పోవడం ఖాయం. పాలకుల దుర్మార్గాలకు బలవడం ఎంతో దూరం లేదు. అవినీతి బురద నుంచి బయటపడక పోతే ప్రజల చేతిలో పరాభవం తప్పదు.



# భారత్‌కు యూఏఈ అధ్యక్షుడు

- స్వయంగా వెళ్లి స్వాగతించిన ప్రధాని మోడీ
- ఇరాన్ సంక్షోభం వేళ.. భారత్‌లో పర్యటన..



**న్యూఢిల్లీ, జనవరి 19:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ భారత్ పర్యటనకు వచ్చాశారు. దిల్లీ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. కరచాలనం చేసి, ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరూ ఒకే కారులో ప్రయాణించారు. అయితే, విదేశాంగ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం.. అల్ నహ్యాన్ కేవలం రెండు గంటలే దిల్లీలో ఉండనున్నట్లు తెలుస్తోంది. సోదరుడు, యూఏఈ అధ్యక్షుడు అల్ నహ్యాన్‌కు స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఇరుదేశాల మధ్య స్నేహానికి ఆయన ఇస్తున్న ప్రాధాన్యాన్ని ఈ పర్యటన చాటుతోంది' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఇరు దేశాధినేతలూ చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇంధన రంగాల్లో సహకారం తదితర అంశాలు చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. అల్ నహ్యాన్‌కు ప్రధాని మోదీ చెక్కతో కళాత్మకంగా రూపొందించిన ఓ పెద్ద ఊయలను కానుకగా ఇచ్చారు. దీన్ని గుజరాత్‌లో తయారు చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలూ కలిసి కాసేపు ఆ ఊయలపై కూర్చుని సంభాషించుకున్నారు. అదేవిధంగా తెలంగాణలో తయారు చేసిన వెండి పె÷-టటెలో కశ్మీరీ పశ్మీనా శాలువాను బహుమతిగా ఇచ్చారు. అల్ నహ్యాన్ తల్లికి కూడా పశ్మీనా శాలువాతోపాటు కుంకుమ పువ్వు అందజేశారు. ఇరాన్- అమెరికా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతినడం, యెమెన్ విషయంలో సౌదీ అరేబియా, యూఏఈల మధ్య ఉద్రిక్తతలు, గాజాలో రాజకీయ అస్థిరతలు నెలకొన్నవేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. యూఏఈ అధ్యక్ష హోదాలో అల్ నహ్యాన్ భారత్‌లో అధికారికంగా పర్యటించడం ఇది మూడోసారి. 2022లో ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం అనంతరం సంబంధాల్లో గణనీయ-ఎమైన పురోగతి కనిపిస్తోంది.

# బీజేపీ నూతన అధ్యక్షుడిగా నితిన్

- నబీన్‌కు మద్దతుగా నామినేషన్లు
- పోటీలో ఎవరూ లేకపోవడంతో ఏకగ్రీవం
- నేడు ప్రముఖుల సమక్షంలో ప్రమాణ స్వీకారం





**న్యూఢిల్లీ, జనవరి 19:** భారతీయ జనతా పార్టీ చరిత్రలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. పార్టీ అధ్యక్షుడిగా అత్యంత పిన్న వయస్కుడైన నేత నితిన్ నబీన్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. నామినేషన్లు అన్నీ ఆయన ఒక్కరి పేరు మీదే దాఖలు అయ్యాయి. నూతన జాతీయ అధ్యక్షుడిగా నితిన్ మంగళవారం అధికారికంగా బాధ్యతలు చేపట్టను న్నారు. ఈ మేరకు ఢిల్లీలో నితిన్ ప్రమాణ స్వీకార కార్య క్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బీజేపీ నేతలు పరిశీ లించారు. భారతీయ జనతా పార్టీకి కొత్త సారథి వచ్చారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ సిన్హా సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఈ ఎన్నిక జరిగింది. మంగళవారం ఉదయం 11 గంటలకు ఆయన పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. బిహార్‌కు చెందిన 46 ఏళ్ల నితిన్ నబీన్ ను భాజపా కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ గతేడాది డిసెంబరులో పార్టీ అనూహ్య ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఆయన్ను పార్టీ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు అప్పుడే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. గతేడాది జరిగిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బాంకీపూర్ నుంచి నాలుగోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. బిహార్ నుంచి పార్టీలో అధ్యక్షుడి స్థాయికి చేరిన తొలి నేతగా నబీన్ గుర్తింపు పొందారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ ఎంపిక చేయడంతో పార్టీ సంస్థాగత నిర్మాణంతో పాటు ప్రధాని మోదీ మంత్రివర్గంలోనూ భారీ మార్పులు ఉంటాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే సమయంలో 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని.. 55ఏళ్ల లోపు వయసున్న నేతలకు జాతీయ స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించబోతున్నారనే ప్రచారం జరుగుతోంది.

# బీర్ల పోటీలో ఇద్దరు యువకుల దుర్మరణం

## అతిగా బీర్లు తాగి మృత్యువాత



**తిరుపతి, జనవరి 19 :** పీలేరు నియోజకవర్గంలో గుండెలు పిండేసే విషాద ఘటన చోటుచేసుకుంది. కేవీపల్లి మండలం బండవడ్డీపల్లి గ్రామంలో బీర్ల పోటీల పేరుతో అతిగా మద్యం సేవించిన ఇద్దరు యువకులు మృతిచెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. మృతిచెందిన ఇద్దరు యువకులు.. ఒక్కొక్కరు 19 బీర్లు తాగినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బండవడ్డీపల్లికి చెందిన ఆరుగురు యువకులు.. బీర్లు తాగేందుకు పోటీ పెట్టుకున్నారు. ఈ క్రమంలో వారు ఏకంగా 19 బీర్లు తాగినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో పరిమితికి మించి బీర్లు తాగడంతో ప్రాణపాయ స్థితికి చేరుకున్నారని పోలీసులు పేర్కొన్నారు. బీర్లు తాగుతున్న సమయంలో యువకుల్లో ఒకడైన మణికుమార్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే సహచరులు అతడిని పీలేరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రికి తీసుకెళ్లే లోగానే మణికుమార్ మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనలో మరో యువకుడు పుష్పరాజ్ కూడా తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. అతడిని వెంటనే ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అయితే పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ పుష్పరాజ్ కూడా మృతి చెందాడు. ఒకే ఘటనలో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో తీవ్ర కలకలం సృష్టించింది. బండవడ్డీపల్లి గ్రామంలో ఈ ఘటనతో శోకసంద్రం అలుముకుంది. మృతిచెందిన యువకుల కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. గ్రామ-స్థులు ఈ ఘటనను తలచుకుని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కేవీపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. అతిగా మద్యం సేవించడమే మృతికి కారణమని ప్రాథమికంగా నిర్ధారించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన యువతకు ఒక కఠిన హెచ్చరికగా నిలుస్తోంది. మద్యం సేవనంలో హద్దులు దాటితే ప్రాణాలకే ప్రమాదమని వైద్యులు సూచించారు. మద్యం పోటీలు, అతిగా సేవించడం ప్రాణాంతకంగా మారుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదు

- పోలండ్ విదేశాంగ మంత్రితో భేటీలో జైశంకర్
- ఉగ్రవాద నిర్మూలనకు కలసి పనిచేస్తామని పోలండ్ హామీ



**న్యూఢిల్లీ, జనవరి 19:** ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ భారత్ సమర్థించదని, ప్రపంచ దేశాలను కూడా ఇదే కోరుతోందని విదేశాంగ మంత్రి జై శంకర్ స్పష్టం చేశారు. పోలండ్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి అయిన రాడోస్లావ్ సికోర్స్కి బజీలి తో భారత విదేశాంగ మంత్రి జైశంకర్ దిల్లీలో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలపై చర్చలు జరిపారు. కాగా గతేడాది అక్టోబర్‌లో పాక్ పర్యటనకు వెళ్లిన సమయంలో పోలండ్ విదేశాంగ మంత్రి జమ్మూకశ్మీర్‌పై చేసిన సూచనలపై జైశంకర్ ఆయనకు చురకలు అంటించారు. ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడూ వ్యతిరేకిస్తూనే ఉంటుందని.. భారత్‌తో స్నేహాన్ని కోరుకునే దేశాలు కూడా ఉగ్రవాదంపై మెతక వైఖరి వీడాలన్నారు. ఉగ్రవాదులు ఎప్పటికైనా ప్రపంచ దేశాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. సరిహద్దు ఉగ్రవాదం వల్ల భారత్ ఎన్ని సమస్యలు ఎదుర్కొంటుందో రాడోస్లావ్‌కు తెలుసని జైశంకర్ అన్నారు. దానిని తగ్గించడానికి చర్యలు తీసుకోవాలే గానీ సరిహద్దుల్లో ఉగ్రవాదానికి ఆజ్యం పోయకూడదని చురకలు అంటించారు. ప్రపంచం ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న సమయంలో ప్రత్యేకంగా భారత్‌ను మాత్రమే లక్ష్యం చేసుకోవడం అన్యాయమన్నారు. భారత్-పోలండ్ ద్వైపాక్షిక సంబంధాలపై మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య సంబంధాలు స్థిరంగా ముందుకు సాగుతున్నాయన్నారు. అయినప్పటికీ వాటిని కాపాడుకోవడానికి నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉందన్నారు. జైశంకర్ వ్యాఖ్యలపై రాడోస్లావ్ సికోర్స్కి స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌తో కలిసి పని చేస్తామన్నారు. పోలండ్ కూడా ఉగ్ర సమస్యలను ఎదుర్కొంటుందని తెలిపారు. కాగా గతేడాది పోలండ్ విదేశాంగ మంత్రి రాడోస్లావ్ పాకిస్థాన్ పర్యటనకు వెళ్లిన సమయంలో అక్కడ మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ సమస్యను సామ-రస్యంగా పరిష్కరించాలని ఆ దేశ నేతలతో కలిసి ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు.

# పనులను పరిశీలించిన విప్



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ : (కోక్కుల వంశీ):** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాజన్న ఆలయంలో నిర్మాణంలో ఉన్న మహామండపం రాఫ్టింగ్ ఫౌండేషన్ ( Raft Foundation) పనులను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనుల నాణ్యత,పురోగతిపై అధికారులతో చర్చించారు..నిర్దేశిత గడువులోపు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఆలయ అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..కాగా సోమవారం సమ్మక్క సారలమ్మ గద్దెల పునర్నిర్మాణం చేసి ప్రారంభించిన సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా విప్ ను అడిగి తెలుసుకున్నారు..

# రైతుబంధు ఎగ్గొట్టే దివానా ఎవడు..!

**బిఆర్ఎస్ నాయకులు గాజుల కృష్ణ రెడ్డి**

**సంక్రాంతి పోయే శివరాత్రి వచ్చే**

**ఇప్పటికే రెండు సీజన్లు రైతు భరోసా ఎగ్గొట్టిండ్రు**

**పెట్టుబడికి డబ్బులు లేక అధిక వడ్డీలకు అప్పులు..**




**నేటి సాక్షి : జోగులాంబ గద్వాల జిల్లా (కేటి దొడ్డి):** మండలం, కొండాపురం గ్రామ రైతు బిఆర్ఎస్ యువ నాయకుడు గాజుల కృష్ణ రెడ్డి మరియు నక్క రవి గోనెల స్వామి, హనుమంతు, తమ పొలంలో నాట్లేసి నెల రోజులు అవుతున్న రేవంత్ రెడ్డి సంక్రాంతికి రైతు భరోసా వేస్తాడని ఆశగా తమ ప్రాంత రైతులందరూ ఎదురుచూశారని రైతుబంధును మెడకయ మీద తలకాయ ఉండే ఎవడన్న ఆపుతాడు రైతుబంధు ఆపడానికి నేనేమన్నా దివాన గలమా అంటూ ప్రగాల్ బాలు పలికిన రేవంత్ రెడ్డి రైతులందరికీ నిరాశే మిగిలింది అని ఆవేదన వ్యక్తం చేశారు రైతు ద్రోహి కాంగ్రెస్ ప్రభుత్వం అడుగడుగున. కష్టాలు, కన్నీళ్లే , పంట పెట్టుబడి సాయం, నుండి సాగునీళ్లు, కరెంటు, ఎరువులు సరఫరా, ఆఖరికి పంట కొనుగోలు, వరకు కాంగ్రెస్ సర్కారు వైఫల్యం చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలో సమయానికి ఎరువులు , రైతుబంధు , 24 గంటల కరెంటు, ధాన్యం కొనుగోలు, ప్రతి ఒక్కటి పండుగల సాగిన వ్యవసాయం దద్దమ్మ కాంగ్రెస్ పాలనలో రైతులకు తీరని నష్టం జరుగుతుంది రైతు ఏడ్చిన రాజ్యం ఉద్దేశించిన వ్యవసాయం ఎక్కువ కాలం నిలువదు అది గుర్తుపెట్టుకోవాలని జిల్లా నాయకులను కూడా హెచ్చరించారు ప్రభుత్వం స్పందించి తక్షణమే రైతు భరోసా విడుదల చేయాలని కోరారు లేదంటే రైతులతో కలిసి మీ ప్రభుత్వం పై ఉద్యమిస్తామని హెచ్చరించారు

# గోదాం కోసం స్థల పరిశీలన..



**నేటి సాక్షి, నారాయణపేట(ఇమామ్ సాబ్ ):** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని గున్ముకుల గ్రామంలో సోమవారం నాడు రైతుల ధాన్యం నిల్వ కోసం గోదాం నిర్మాణం చేసేందుకు స్థలం పరిశీలన చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామంలో యువజన సంఘం భవనం నిర్మాణం కోసం స్థలం పరిశీలించినట్లు సర్వే అధికారులు తెలిపారు. ఈ స్థల పరిశీలనలో గ్రామ సర్పంచ్ అనంతమ్మ అయ్యప్ప రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ నర్సింలు, జిపిఓ, మండల సర్వేర్, తదితరులు పాల్గొన్నారు.

# ఏబీజేపీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేష్ గౌడ్



**మంచిర్యాల జిల్లా। నేటి సాక్షి :** అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ ABJPF తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మంచిర్యాల జిల్లాకు చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి రమేష్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ కీలక నిర్ణయం తీసుకుని అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. గత కొన్నేళ్లుగా జర్నలిజం రంగంలో రమేష్ గౌడ్ అందిస్తున్న సేవలు, జర్నలిస్టుల సమస్యలపై ఆయనకున్న లోతైన అవగాహన, హక్కుల పరిరక్షణకు చేసిన కృషిని గుర్తించిన రాష్ట్ర కమిటీ ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల రక్షణ, భద్రత, సంక్షేమం కోసంనిరంతరం కృషి చేస్తానని, రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లేందుకు అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ వేదికగా పోరాటం సాగిస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించినమీడియా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అకాడమీ చైర్మన్ ఇసంపెల్లి వేణు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బింగి సుధాకర్, ఏబీజేపీఎఫ్ రాష్ట్ర చైర్మన్ మంచు కుమార్,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్కాల సమ్మయ్య గౌడ్,జాతీయ, రాష్ట్ర కమిటీ సభ్యులు, తోటి జర్నలిస్టు మిత్రులకు రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ గౌడ్ నియామకంపై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సహా రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.

# ఘనంగా యోగి వేమన జయంతి




- **బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు, విజయ గణపతి ఆలయ ధర్మకర్త పుష్పరెడ్డి ఘన నివాళులు**

**నేటి సాక్షి తిరుపతి,తిరుపతి రూరల్:** ప్రజా కవి,సామాజిక విజ్ఞనకారుడు, తాత్వికుడు, సంఘ సంస్కర్త యోగి వేమన జయంతి వేడుకను తిరుచానూరు ఫ్లై ఓవర్ సమీపాన నేతాజీ నగర్ విజయ గణపతి ఆలయం,యోగి వేమన మార్గం కూడలి వద్ద బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు, విజయ గణపతి ఆలయ ధర్మకర్త పుష్పరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలోస్తానిక నేతాజీ నగర్ ముఖ్య నాయకులు నరసింహ రెడ్డి, మెరిటస్ కాలేజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని యోగి వేమన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పుష్ప రెడ్డి మాట్లాడుతూ యోగి వేమన నైతిక విలువలు,విజ్ఞానం అందించే పద్యాలు,రచనలు ద్వారా సమాజ హిత సందేశాలు అందించారని,అలాంటి మహానుభావుడు జయంతి జనవరి 19న నిర్వహించడం, స్మరించడం జరుగుతుందని,ఆయన సేవలు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం కడపలో యోగి వేమన విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని,అందుకే నేడు స్థానికంగా ఉన్న కాలేజీ ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి,నేతాజీ నగర్ కాలనీ ఏర్పాటులో,ముఖ్య పాత్ర పోషించిన నరసింహా రెడ్డి పాల్గొని ఆదర్శంగా తీసుకున్నారని, అదే విధంగా నేటి యువత ఆయన స్ఫూర్తితో, ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని తెలిపారు. కార్యక్రమం అనంతరం విజయ గణపతి స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించిన,స్తానికులు, కాలేజీ ఉపాధ్యాయులు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# మరికల్ లో ఎద్దుల బండ్ల గిరిక పోటీలు



- **మరికల్ వికాస సమితి వేదిక ఆధ్వర్యంలో......**
- **భారీ సంఖ్యలో హాజరైన రైతుల ఎద్దుల పండ్లు....**

**నేటి సాక్షి, నారాయణపేట,(ఇమామ్ సాబ్):** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కన్మనూరు రహదారిలో సోమవారం నాడు మరికల్ వికాస సమితి వేదిక ఆధ్వర్యంలో ఎద్దుల బండ్ల గిరిక పోటీలను నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ సూర్య మోహన్ రెడ్డి, మరికల్ గ్రామ సర్పంచ్ చెన్నయ్యల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎద్దుల బండ్ల గిరికా పోటీలను నిర్వహించేందుకు సహకరించిన మరికల్ గ్రామానికి చెందిన రాజమూరు శ్రీనివాసరెడ్డి మొదటి బహుమతి కింద రూ,20 వేల రూపాయలను అందజేయడం జరిగింది, రెండో బహుమతి కింద మరికల్ పట్టణానికి చెందిన ఆదిత్య మెడికల్ షాప్, హాస్పిటల్ యజమాని బొంత సతీష్ కుమార్ ఆధ్వర్యంలో 15వేల రూపాయలను అందజేయడం జరిగింది. మూడో బహుమతి కింద మరికల్ గ్రామ 12వ వార్డు సభ్యులు జోగు రామేశ్వరి జోగు మల్లేష్ ఆధ్వర్యం లో రూ పదివేల రూపాయలను అందజేయడం జరిగింది. నాలుగో బహుమతిని మరికల్ గ్రామానికి చెందిన వైదిగుప్త రైతులకు రూ,5000 రూపాయలను బహుమతి కింద అందజేయడం జరిగింది. ఈ ఎద్దుల బండ్ల గిరికల పోటీల కార్యక్రమంలో మరికల్ మండలం లో ని వివిధ గ్రామాలకు నుండి దాదాపు 30 మంది రైతులు ఎడ్లబండ్లతో పోటీలో పాల్గొనడం జరిగింది. ఈ పోటీలో దాదాపు చుట్టుపక్కల గ్రామాల రైతులు భారీ సంఖ్యలో హాజరు కావడం జరిగింది. పోటి పోటీలో పాల్గొన్న రైతులకు సమితి ఆధ్వర్యంలో యూనిఫాంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ ఉపసర్పంచ్ కాజా, వార్డు సభ్యులు, గ్రామ అఖిలపక్ష నాయకులు మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరన్న, పట్టణ హరీష్ కుమార్, కాటేకొండ ఆంజనేయులు, గోవర్ధన్, పి రామకృష్ణ, బొంత మొగు లయ్య, గాజుల కమల్, మాజీ ఎంపీటీసీ సీమ గోపాల్, మాజీ సర్పంచ్ జగదీష్, మాజీ ఉపసర్పంచ్ వీర బసంత్ కుమార్, సురిటి చంద్రశేఖర్, పెంట మీద రాఘవేంద్ర, రామకృష్ణారెడ్డి, మరికల్ ఈ యువకమండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల నుంచి హాజరైన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తొట్టంబేడులో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్



- **వైద్యాధికారులు డాక్టర్ శివప్రియ, డాక్టర్ లహరిణి**

**నేటి సాక్షి తిరుపతి:** టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ(స్విమ్స్) ఆధ్వర్యంలో సోమవారం ఏర్పేడు మండల కేంద్రంలోని పిహెచ్సీలో, తొట్టంబేడులోని సచివాలయంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారులు డాక్టర్ శివప్రియ, డాక్టర్ లహరిణి తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతోపాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ లావణ్య, డాక్టర్ సాయిపూజ, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ హరిత, సర్పంచ్ కె.సుబ్రహ్మణ్యం, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్, స్థానిక నాయకులు సి.సుబ్రహ్మణ్యం, పిహెచ్ ఎన్ సంపూర్ణ, సూపర్వైజర్లు ధనమ్మ, నాగేంద్ర బాబు, గౌరమ్మ, ఎంఎల్ హెచ్ పిలు, ఏఎన్ఎంలు టి.సంధ్యారాణి, వరలక్ష్మీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం..

- జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్

**నేటి సాక్షి తిరుపతి, గంగాధర నెల్లూరు:** చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతుల ప్రభుత్వం మని జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ అన్నారు. సోమవారం గంగాధర నెల్లూరు మండలం నెల్లేపల్లి రైతు భరోసా కేంద్రంలో రైతులకు సబ్సిడీ యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే దేశానికి రాజు అనే నినాదంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అడుగులు వేస్తున్నారని అన్నారు. రైతుల కోసం నిరంతరం ముఖ్యమంత్రి ఎన్నో కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. రైతు లేనిదే దేశం లేదని, రాష్ట్రం లేదని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రంలో ఉన్న రైతులు అభివృద్ధి చెందుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్, టిడిపి నాయకులు బుజ్జి రెడ్డి రమేష్



స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాసులు మెంబర్ మోహన్ ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి స్వచ్ఛంద ముందడుగు



- అయిలాపూర్ శిశుమందిర్‌లో అదనపు తరగతి గదుల ప్రారంభం
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు

**నేటి సాక్షి - కోరుట్ల(రాధారపు నర్సయ్య):** విద్యాభివృద్ధి లక్ష్యంగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టడం అభినందనీయమని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేని అన్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలోని శిశుమందిర్‌లో సోమవారం రెండు అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

### సొంత నిధులతో నిర్మాణం

నిమిషకవి నవీన్–దివ్య, గోనె సురేందర్–మేఘన దంపతులు విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తమ సొంత నిధులతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ నిర్మాణాల ప్రారంభోత్సవానికి బీజేపీ జిల్లా, రాష్ట్ర నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

### సమాజానికి ఆదర్శం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి తరగతి గదుల నిర్మాణం చేయడం నిజంగా ప్రశంసనీయం అన్నారు. ఇలాంటి సేవాభావం ప్రతి ఒక్కరిలో ఉండాలని, నిమిషకవి నవీన్–దివ్య, గోనె సురేందర్–మేఘనలను సమాజం ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టిన దాతలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కార్యక్రమానికి హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు చిట్నేనిలను నిర్వాహకులు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అయిలాపూర్ గ్రామ ఉపసర్పంచ్ వనపర్తి సౌమ్య క్రాంతి, విద్య పీఠం కరీంనగర్ ఇంచార్జీ కాటం రవీందర్, జిల్లా కార్యదర్శి బండారి కమలాకర్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేముల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ ఇందూరి సత్యం, కోరుట్ల అధ్యక్షుడు వేముల రవి కిరణ్‌తో పాటు స్థానిక నాయకులు రమేష్, రాములు, గోపి, రాజు, సురేష్, సుదర్శన్, తుకారం, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో గంజాయి ముఠా అరెస్టు

- కల్లూరు రోడ్డులో వాహనాల తనిఖీలో నలుగురు పట్టివేత

**నేటి సాక్షి - కోరుట్ల (రాధారపు నర్సయ్య):** కోరుట్ల పట్టణం మరియు మండల ప్రాంతాల్లో గంజాయిని అక్రమంగా సరఫరా చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు పట్టణంలోని కల్లూరు రోడ్డులో వాహనాల తనిఖీలు చేపట్టగా, ఇద్దరు బైక్‌లపై గంజాయిని తరలిస్తున్న నలుగురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు కోరుట్ల సబ్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి తెలిపారు.

### పోలీసుల తనిఖీలో బయటపడ్డ అక్రమ రవాణా

ఈ తనిఖీల సమయంలో నిందితుల వద్ద నుంచి సుమారు 100 గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో కోరుట్ల పట్టణానికి చెందిన పసుపుల మణి సాయి (20), కండ్లె రోహిత్ (20), అలాగే కోరుట్ల మండలం కల్లూరు గ్రామానికి చెందిన బుయ్య దీపక్ (20), వనతడుపుల మనోహర్ (18) ఉన్నట్లు ఎస్సై వివరించారు.

### పరారీలో ఉన్న ప్రధాన సరఫరాదారు..

పట్టుబడిన నలుగురు కలిసి ఒక గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసి, కోరుట్ల పట్టణం మరియు మండల పరిధిలో విక్రయించేందుకు వెళ్తుండగా పోలీసులకు చిక్కినట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో పరారీలో ఉన్న ప్రధాన సరఫరాదారుని గుర్తించి త్వరలోనే అరెస్టు చేస్తామని పోలీసులు పేర్కొన్నారు.

### కఠిన చర్యలు తప్పవు: ఎస్సై చిరంజీవి

గంజాయిని విక్రయించే, సరఫరా చేసే, వినియోగించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే హిస్టరీ షీట్లు తెరచి పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ఎస్సై చిరంజీవి హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ఆయన సూచించారు. ఇటువంటి



అక్రమ కార్యకలాపాలపై పోలీసుల నిఘా మరింత కఠినంగా కొనసాగుతుందని తెలిపారు.

# మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా





**మంచిర్యాల జిల్లా, నేటి సాక్షి:** రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆదేశాల మేరకు చెన్నూరు పట్టణ బిజెపి ఆధ్వర్యంలో చెన్నూరు స్థానిక సమస్యల పై చెన్నూర్ మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించరు అనంతరం జిల్లా బిజెపి అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా చెన్నూరు పట్టణం లో ఉన్న స్థానిక సమస్యలపై మాట్లాడరు. 1, స్మశాన వాటిక వెంటనే నిర్మించాలని. 2, పాత బస్టాండ్ కూరగాయల మార్కెట్ సంపూర్ణంగా నిర్మించి కనీస అవసరాలు అయిన టాయిలెట్స్, త్రాగునీరు వసతి కల్పించాలని. 3, బైపాస్ నిర్మాణం త్వరగా పూర్తి చేపట్టాలని. 4,ఎమ్ ఆర్ ఓ కార్యాలయం వెంటనే పాత బస్టాండ్‌లో ఖాళీ గా ఉన్న నీటి పారుదల శాఖ భవనం కి మార్చాలని ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. 5, బస్ డిపో నిర్మాణాన్ని తక్షణమే మొదలుపెట్టాలని డిమాండ్ చేసారు, అనంతరం మున్సిపల్ కమిషనర్‌కి సమస్యల మీద చెన్నూరు మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పట్టణ బీజేపీ అధ్యక్షులు తుమ్మ శ్రీపాల్, జిల్లా బిజెపి మాజీ ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్, కొండపాక చారి, మాజీ పట్టణ అధ్యక్షులు జాడి తిరుపతి, గర్రెపల్లి వెంకట నర్సయ్య, కమ్మల శ్రీనివాస్, తలారి రాజయ్య,ఏతం శివకృష్ణ, కొత్తూరి దుర్గ ప్రసాద్, తలారి మధు రాజ్, కోటపల్లి అద్యక్షులు పెద్దింటి పున్నం, మాజీ కోటిపల్లి అధ్యక్షులు మంత్రి రామయ్య , చెన్నూరు రూరల్ అధ్యక్షులు బుర్ర రాజశేఖర్ గౌడ్ మహిళా నాయకురాలు జిల్లా బిజెపి సభ్యులు శ్రావణి,స్వరూప తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హ్యాండ్ బాల్ పోటీలకు త్రిష



**నేటి సాక్షి, ధర్మారం:** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలు ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న జైనపురం త్రిష జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు నారాయణపేట జిల్లాలో కోస్గి గ్రామంలో 7నుండి 9 వరకు నవంబర్ నెలలో జరిగాయి. ఈ పోటీలలో మంచి ప్రతిభను కనబరిచి త్రిష జాతీయస్థాయి పోటీలకు ఎంపికై జాతీయ స్థాయి పోటీలు గుజరాత్ రాష్ట్రంలోని సోమనాథ్ లో ఈనెల 19 నుండి 23 వరకు జరిగే 69వ ఎస్ జి ఎఫ్ అండర్ 19 హ్యాండ్ బాల్ పోటీలకు తెలంగాణ జట్టు తరపున పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు బైకాని కొమురయ్య, మేకల సంజీవ్ రావు ఉపాధ్యాయులు, విద్యార్థులు త్రిషను అభినందించారు.

# అక్రమ ఇసుక డంపింగ్ స్వాధీనం



**నేటి సాక్షి మెట్‌పల్లి (దామ రాజేష్):** మల్లాపూర్ మండల తహసీల్దార్ ఆదేశాల మేరకు శుక్రవారం వాల్గొండ గ్రామంలో రెవెన్యూ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా నిల్వ చేసిన మూడు ఇసుక కుప్పలు, సుమారు 35 ట్రిప్పుల ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఇసుక అక్రమ రవాణా, నిల్వలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టామని అధికారులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుక నిల్వలు కొనసాగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో గిర్దావర్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సంఘ సభ్యులకు వడ్డీలేని రుణాలు.

### చెక్కు అందజేసిన అడిషనల్ కలెక్టరు ఎం.సుధీర్.



**నేటి సాక్షి వికారాబాద్:** వికారాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సత్యభారతి ఫంక్షన్ హాలులో మెప్మా స్వయం సహాయక సంఘ మహిళా సభ్యులకు వడ్డీ లేని రుణాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో 2023–24 2024–25 సం. లో బ్యాంకు లింకేజి ద్వారా రుణాలు తీసుకున్న 317 స్వయం సంఘాలకు గాను మొత్తం రూ. 95.00 లక్షల రూపాయలు చెక్కు ను అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టరు శ్రీ.ఎం.సుధీర్ , మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల.శ్రీనివాస్ ,పి ఏ సి ఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, మున్సిపల్ కమీషనర్ శ్రీ.జాకీర్ అహ్మద్, ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.ఎం.సి అర్బన్ శ్రీ.గుజ్జరి రవి.కుమార్ , టి.ఎం.సి శ్రీ.ఎం. వెంకటేశ్ , ప్రజా ప్రతినిధులు, మెప్మా సిబ్బంది, మెప్మా రిసోర్స్ పర్సన్లు మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఆరోగ్య భవనం

### ఉపకేంద్రాన్ని పడగొట్టి నూతన భవనం నిర్మించాలి:


### బిజెపి మండల అధ్యక్షుడు రాయపాటి మురళిమోహన్





**నేటి సాక్షి పాములపాడు:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే "జనతా వారధి" కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసిందని బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ తెలిపారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పీ వీ ఎన్ మాధవ్ గారి పిలుపు మేరకు, బిజెపి జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు గారి సూచన మేరకు, బిజెపి సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ ఆద్వర్యంలో జనతా వారధి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజనతా వారధి కార్యక్రమం లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజెపి నిరంతరం కృషి చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటుందని తెలిపారు. మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ మండల కేంద్రమైన పాములపాడు లో గత కొన్ని సంవత్సరాల నుంచి శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రాన్ని పడగొట్టి వెంటనే నూతన భవనం ఏర్పాటు చేయాలని, గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు, వితంతువులు, చిన్నపిల్లలకు, వృద్ధులకు ప్రాథమిక చికిత్స లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కావున వెంటనే శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని తెలిపారు. ప్రజల నుండీ వచ్చిన వినతి పత్రాలను తహసిల్దార్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రుద్రవరం గ్రామ బిజెపి నాయకులు చంద్రారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లండన్‌కు వెళ్లిపోయిన కోహ్లీ



మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియాకు ఘోర పరాజయం ఎదురవ్వడంతో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ లండన్‌కు వెళ్లిపోయాడు. సోమవారం ఉదయమే ముంబై ఎయిర్‌పోర్ట్‌లో లండన్ లట్ ఎక్కాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఆదివారం ఇండోర్ వేదికగా మూడో వన్డేలో న్యూజిలాండ్ 41 పరుగుల తేడాతో భారత్‌ను చిత్తు చేసిన సంగతి తెలిసిందే. న్యూజిలాండ్ విధించిన 338 పరుగుల లక్ష్యఛేధనలో భారత్ 296 పరుగులకు ఆలౌటైంది. విరాట్ కోహ్లీ(108 బంతుల్లో 10 ఫోర్లు, 3 సిక్స్‌లతో 124) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ..నితీష్ కుమార్ రెడ్డి(57 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53), హర్షిత్ రాణా(43 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52) హాఫ్ సెంచరీలతో రాణించినా ఫలితం లేకపోయింది. ఈ పరాజయంతో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా 1-2తో న్యూజిలాండ్‌కు కోల్పోయింది. భారత గడ్డపై న్యూజిలాండ్ వన్డే సిరీస్ గెలవడం ఇదే తొలిసారి. మరో ఐదు నెలల వరకు టీమిండియాకు వన్డే మ్యాచ్‌లు లేకపోవడంతో విరాట్ కోహ్లీ లండన్‌కు వెళ్లిపోయాడు. విరాట్ కోహ్లీ తన ఫ్యామిలీతో లండన్‌లో కాపురం పెట్టిన సంగతి తెలిసిందే. తన ఇద్దరు పిల్లలు వామిక, అకాయ్‌లకు సెలెబ్రిటీ హోదా ఉండకూడదని, మీడియాకు దూరంగా ఉంచాలనే కారణాలతో విరాట్ కోహ్లీ-అనుష్క శర్మలు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే అంతర్జాతీయ టీ20లతో పాటు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ.. కేవలం వన్డే ఫార్మాట్‌లోనే కొనసాగుతున్నాడు. వన్డే ప్రపంచకప్ 2027 ఆడటమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో తొలి రెండు వన్డేల్లో డకౌట్ అయిన కోహ్లీ.. మూడో వన్డేలో హాఫ్ సెంచరీతో చెలరేగాడు. అక్కడి నుంచి తన ఫామ్‌ను కొనసాగిస్తూ పాత కోహ్లీలా చెలరేగుతున్నాడు. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌లో రెండు సెంచరీలతో పాటు హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. తాజాగా న్యూజిలాండ్‌తో ముగిసిన సిరీస్‌లో తొలి వన్డేలో 93 పరుగులు.. ఆఖరి మ్యాచ్‌లో 124 పరుగులతో రాణించాడు. టీమిండియాకు మరో ఐదు నెలల పాటు వన్డే మ్యాచ్‌లు లేవు. ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా జూలై 14న బర్మింగ్ హామ్ వేదికగా భారత్ తొలి వన్డే ఆడనుంది. ప్రస్తుతం టీమిండియా ఫోకస్ అంతా ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ మీదే ఉంది. అలాగే జనవరి 21 నుంచి న్యూజిలాండ్‌తో ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది. ప్రపంచకప్ ముగిసిన వెంటనే మార్చి 26న ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది.

# రోహిత్ శర్మ వన్డే కెరీర్‌కు ఎండ్ కార్డ్ పడినట్లేనా?




న్యూజిలాండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత మాజీ కెప్టెన్, స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ ఘోరంగా విఫలమవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మూడు మ్యాచ్‌ల్లో కలిపి కేవలం 61 పరుగులు మాత్రమే చేయడంతో, 2027 వన్డే ప్రపంచ కప్‌లో ఆయన స్థానంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. టీ20, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వీడ్కోలు పలికిన రోహిత్ శర్మ, ప్రస్తుతం కేవలం వన్డే ఫార్మాట్‌పైనే దృష్టి పెట్టారు. అయితే, తాజా సిరీస్‌లో ఆయన ప్రదర్శన నిరాశపరచడం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. కోచ్ గంభీర్ ఎప్పుడూ కుర్రాళ్లకు అవకాశాలు ఇవ్వాలని మొగ్గు చూపుతుంటారు. 2027 ప్రపంచ కప్ నాటికి జట్టును యువతతో నింపాలని ఆయన భావిస్తున్నారు. రోహిత్ వయస్సు రీత్యా ఆయన ఫిట్‌నెస్, ఫామ్‌ను గంభీర్ నిశితంగా గమనిస్తున్నారు. గిల్ సారథ్యంలో కొత్త తరం జట్టును నిర్మించే క్రమంలో సీనియర్లను పక్కన పెట్టే సాహసం గంభీర్ చేస్తారా అనేది ఇప్పుడు ఆసక్తికరం. న్యూజిలాండ్ సిరీస్‌లో విరాట్ కోహ్లీ తన ఫామ్‌ను నిలబెట్టుకోగా, రోహిత్ మాత్రం తడబడ్డారు. గతంలో దక్షిణాఫ్రికా సిరీస్‌లో ఇద్దరూ రాణించి విమర్శలకు సమాధానం ఇచ్చారు. కానీ ఇప్పుడు రోహిత్ వరుసగా విఫలమైతే, గంభీర్ కఠిన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. 2027 ప్రపంచ కప్ దక్షిణాఫ్రికా వేదికగా జరగనుంది. దక్షిణాఫ్రికాలోని వేగవంతమైన పిచ్‌లపై రోహిత్ శర్మకు ఉన్న అనుభవం, ఆయన ఆడే 'పుల్ షాట్లు' జట్టుకు ప్లస్ పాయింట్ అవుతాయి. రోహిత్ క్రీజులో ఉంటే ప్రత్యర్థి బౌలర్లకు ఉండే భయం అంతా ఇంతా కాదు. ఈ కోణంలో చూస్తే ఆయన అనుభవం జట్టుకు ఎంతో అవసరం. ఒకవేళ రోహిత్ శర్మ జట్టులో లేకపోతే, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు యశస్వి జైస్వాల్ సిద్ధంగా ఉన్నారు. యువ ఆటగాడైన జైస్వాల్ తన దూకుడైన ఆటతీరుతో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించారు. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా జైస్వాల్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో కూడా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ రోహిత్ శర్మ జట్టులో లేకపోతే, ఆ స్థానాన్ని భర్తీ చేసేందుకు యశస్వి జైస్వాల్ సిద్ధంగా ఉన్నారు. యువ ఆటగాడైన జైస్వాల్ తన దూకుడైన ఆటతీరుతో ఇప్పటికే అందరి దృష్టిని ఆకర్షించారు. రోహిత్ స్థానంలో ఓపెనర్‌గా జైస్వాల్‌ను సిద్ధం చేయాలనే ఆలోచనలో కూడా మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది.

## ఒక్క ఫెయిల్యూర్‌తో విమర్శలా?

### ప్రెస్‌మీట్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్



న్యూజిలాండ్‌తో జరిగిన మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో కోల్పోయింది. దీనికితోడు స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఆటతీరు, ఫామ్?పైనా అందోళన నెలకొంది. ఈ సిరీస్‌లో భారీ అంచనాలతో బరిలో దిగిన రోహిత్ ఘోరంగా విఫలమయ్యాడు. చేసిన తప్పు పదే పదే చేస్తూ చేతులారా వికెట్ కోల్పోయాడు. అయితే మ్యాచ్ అనంతరం రోహిత్ ఫామ్, ఫ్యూచర్?పై కెప్టెన్? శుభ్?మన్ గిల్‌కు ప్రెస్‌మీట్‌లో ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. మ్యాచ్ తర్వాత జరిగిన విలేకరుల సమావేశంలో రోహిత్ ఫామ్ గురించి గిల్‌ను విలేకర్లు ప్రశ్నించారు. దీనికి గిల్, రోహిత్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని, ఒక్క సిరీస్ ప్రదర్శన ఆధారంగా అతడి ఫామ్‌ను ప్రశ్నించడం సరైనది కాదని గిల్ బదులిచ్చాడు. 'రోహిత్ భాయ్ ప్రస్తుతం మంచి ఫామ్?లో ఉన్నాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా సిరీస్ నుంచి అదే రిథమ్ కొనసాగిస్తున్నాడు. ఈ సిరీస్‌లో కూడా రోహిత్‌కు తొలి రెండు మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాలే దక్కాయి. కానీ వాటిని భారీ స్కోర్లుగా మార్చలేకపోయాడు. ప్రతి మ్యాచ్‌లోనూ ఓపెనర్లు సెంచరీ సాధించడం కష్టం. కానీ రోహిత్ మాత్రం ఎల్లప్పుడూ దాని కోసమే ప్రయత్నిస్తాడు' అని గిల్ రిప్లై ఇచ్చాడు. ఈ సిరీస్?లో రోహిత్ నుంచి పెద్ద ఇన్నింగ్స్ ఒక్కటీ రాలేదు. మూడు మ్యాచ్?ల్లో అతడు 20.33 సగటుతో మొత్తం 61 పరుగులు మాత్రమే చేశాడు. ఒక్క అర్ధ సెంచరీ కూడా చేయలేకపోయాడు. తొలి వన్డేలో 26 పరుగులు చేసి ఔటైన రోహిత్, రెండో మ్యాచ్‌లో 24 రన్స్‌కు పెవిలియన్ చేరాడు. ఇక తాజాగా ఇండౌర్ వేదికగా జరిగిన మూడో వన్డేలో 13 బంతుల్లో 11 పరుగులకే ఔట్ అయ్యాడు. ఛేదనలో రోహిత్ వికెట్ భారత్ విజయావకాశాలను దెబ్బతీసింది. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత రోహిత్ దాదాపు ఎనిమిది నెలల తర్వాత అదే ఏడాది ఆక్టోబర్?లో ఆస్ట్రేలియా సిరీస్‌తో అంతర్జాతీయ క్రికెట్లో బరిలోకి దిగాడు. ఆ సిరీస్‌లో మూడు మ్యాచ్?ల్లో 101.00 యావరేజ్‌తో 202 పరుగులు చేశాడు. ఇందులో ఒక హాఫ్ సెంచరీ, ఒక సెంచరీ ఉంది. దీంతో రోహిత్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. ఆ తర్వాత డిసెంబర్‌లో సౌతాఫ్రికాతో జరిగిన సిరీస్‌లో మూడు ఇన్నింగ్స్‌లో 48.67 సగటుతో 146 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. తాజాగా జరిగిన కివీస్ సిరీస్‌లోనే రోహిత్ విఫలమయ్యాడు.

# టీ20 వరల్డ్‌కప్ నుంచి బంగ్లాదేశ్ ఔట్




ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్ వేదికగా జరిగే తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చేసిన విజ్ఞప్తికి అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్(ఐసీసీ) నిరాకరించినట్లు తెలుస్తోంది. మెగా టోర్నీకి తక్కువ సమయం ఉండటంతో వేదికల తరలింపు సాధ్యం కాదని బీసీబీకి ఐసీసీ స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే జనవరి 21లోపు భారత్‌కు వచ్చేది రానిది తేల్చుకోవాలని బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు ప్రముఖ క్రికెట్ వెబ్‌సైట్ ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్‌ఫో పేర్కొంది. అయితే ఈ విషయంపై ఐసీసీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన అయితే రాలేదు. ఒకవేళ బంగ్లాదేశ్ మొండిపట్టుతో ఉంటే టోర్నీ నుంచి తప్పించనున్నారు. బంగ్లా స్థానంలో తదుపరి ర్యాంక్ కలిగిన స్కాట్లాండ్ జట్టు వరల్డ్‌కప్ మ్యాచ్‌లు ఆడే అవకాశం ఉంది. ఫిబ్రవరి 7 నుంచి 8 వరకు జరిగే టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీకి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే భద్రతా కారణాలను సాకుగా చూపుతూ బంగ్లాదేశ్

తమ మ్యాచ్‌లను భారత్ నుంచి శ్రీలంకకు తరలించాలని ఐసీసీకి లేఖ రాసింది. ఫిబ్రవరి 7 నుంచి టోర్నీ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. ఇంత తక్కువ సమయంలో వేదికలను తరలించడం సాధ్యం కాదని ఐసీసీ చెబుతోంది. అయినా బీసీబీ మొండి పట్టు వీడటం లేదు. ఈ క్రమంలోనే ఢాకాలో జరిగిన సమావేశంలో బీసీబీకి ఐసీసీ డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. బంగ్లాదేశ్ జట్టు భద్రతకు ఎలాంటి ముప్పు వాటిల్లదని ఐసీసీ హామీ ఇచ్చినట్లు సమాచారం. ఇంగ్లండ్, ఇటలీ, నెపాల్, వెస్టిండీస్‌తో గ్రూప్ సీలో ఉన్న బంగ్లాదేశ్.. లీగ్ దశలో భారత్ వేదికగా నాలుగు మ్యాచ్‌లే ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 7న కోల్‌కతాలోని ఈడెన్ గా÷-డ్గ÷న్స్‌లో తమ తొలి మ్యాచ్ లో వెస్టిండీస్‌తో.. ఇదే వేదికగా ఫిబ్రవరి 9న ఇటలీ, ఫిబ్రవరి 14న ఇంగ్లండ్‌తో బంగ్లాదేశ్ తదుపరి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 17న ముంబైలోని వాఖండే వేదికగా నేపాల్‌తో మూడో మ్యాచ్ ఆడనుంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఆ జట్టు ఆటగాళ్లను ఐపీఎల్ నుంచి బహిష్కరించాలని భారత్ వ్యాప్తంగా డిమాండ్లు రావడంతో ముస్తాఫిజుర్ రెహ్మాన్ ను కేకేఆర్ తొలగించిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై ఆగ్రహంగా ఉన్న బీసీబీ భద్రత పరమైన కారణాలను తెరమీదికి తెచ్చింది.

# ఓటమికి ప్రధాన కారణం మన ఫీల్డింగ్

### క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్



న్యూజిలాండ్ జట్టుతో స్వదేశంలో జరిగిన వన్డే సిరీస్‌ను టీమిండియా 2-1 తేడాతో కోల్పోవడంపై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చివరి వన్డేలో విరాట్ కోహ్లీ(124) అద్భుత సెంచరీతో పోరాడినా టీమిండియాకు ఓటమి తప్పలేదు. ఈ నేపథ్యంలో జట్టు వైఫల్యాలపై పోస్టుమార్టం చేసిన సునీల్ గవాస్కర్.. ఓటమికి ప్రధాన కారణం బ్యాటింగ్ లేదా బౌలింగ్ కాదని.. మన ఫీల్డింగ్ అని కుండబద్ధలు కొట్టారు. న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ సైమన్ డౌల్‌తో జరిగిన చర్చలో గవాస్కర్ భారత జట్టు ఫీల్డింగ్ ప్రమాణాలను తప్పుపట్టారు. ముఖ్యంగా మిడిల్ ఓవర్లలో ఫీల్డర్లు చూపిన ఉదాసీనత కివీస్ బ్యాటర్లకు వరంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. 'నేను పేర్లు చెప్పాలని అనుకోవడం లేదు కానీ, కొంతమంది ఆటగాళ్లు చాలా తేలికగా సింగిల్స్ ఇచ్చేశారు. దీనివల్ల బౌలర్లు సృష్టించిన ఒత్తిడి మొత్తం నీరుగారిపోయింది' అని గవాస్కర్ మండిపడ్డారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్లు ఫీల్డింగ్‌లో చురుగ్గా ఉన్నప్పటికీ, మిగతా జట్టులో ఆ చురుకుదనం కనిపించలేదని ఆయన విమర్శించారు. సులభంగా స్ట్రైక్ రొటేట్ చేసే అవకాశం ఇవ్వడం వల్ల డారిల్ మిచెల్, ÷-లగెన్ ఫిలిప్స్ వంటి బ్యాటర్లు ఎలాంటి రిస్క్ తీసుకోకుండానే సెటిల్ అయిపోరోహిత్, కోహ్లీల ఫిట్‌నెస్‌ను సమర్థించిన గవాస్కర్.. జట్టులోని మిగతా యువ ఆటగాళ్ల నిబద్ధతపై పరోక్షంగా ప్రశ్నలు సంధించారు. ఆధునిక క్రికెట్‌లో ఫీల్డింగ్ అనేది మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే అంశమని, అక్కడ అలసత్వం ప్రదర్శించడం క్షమించరాని నేరమని ఆయన పేర్కొన్నారు. మొత్తానికి శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని ఈ యువ జట్టు ఫీల్డింగ్ విభాగంలో మరింత కష్టపడాల్సి ఉందని, లేకపోతే రాబోయే సిరీస్‌లలో కూడా ఇలాంటి పరాజయాలు తప్పవని సునీల్ గవాస్కర్ హెచ్చరించారు.

# చరిత్ర సృష్టించిన వీనస్ విలియమ్స్



అమెరికా టెన్నిస్ స్టార్ వీనస్ విలియమ్స్ చరిత్ర సృష్టించింది. ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ చరిత్రలోనే సింగిల్స్ ఆడిన అత్యంత పెద్ద వయసున్న మహిళా క్రీడాకారిణిగా నిలిచింది. 45 ఏళ్ల వయసులో ఆమె ఈ టోర్నీ ఆడి ఈ అరుదైన ఘనతను అందుకుంది. ఈ క్రమంలో ఆమె జపాన్‌కు చెందిన కిమికో డేట్ (44 ఏళ్లు) రికార్డ్‌ను బద్దలు కొట్టింది. వీనస్ విలియమ్స్ ర్యాంక్ 576 కాగా.. వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా ఆమె ఈ టోర్నీలో ఆడింది. మహిళల సింగిల్ తొలి రౌండ్ మ్యాచ్‌లో వీనస్ విలియమ్స్ 7 6, 3 6, 4 6 తేడాతో సెర్బియాకు చెందిన ఓల్గా డానిలోవిచ్ చేతిలో ఓటమిపాలైంది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌ను వీనస్ విలియమ్స్ తృటిలో చేజార్చుకుంది. తొలి సెట్ గెలిచిన ఆమె రెండో సెట్‌లో ఓటమిపాలైంది. మూడో సెట్‌లో 4 0తో ఆధిక్యంలో నిలిచి ఆధిపత్యం చెలాయించింది. కానీ ప్రత్యర్థి ఓల్గా పుంజుకొని వీనస్ విలియమ్స్‌ను మట్టికరిపించింది. 1998లో 17 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియా ఓపెన్‌లోకి అరంగేట్రం చేసిన వీనస్ విలియమ్స్.. తొలి టోర్నీలోనే క్వార్టర్స్‌కు చేరుకుంది. గత 28 ఏళ్లుగా ఆస్ట్రేలియా ఓపెన్ ఆడుతున్నా.. టైటిల్ మాత్రం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. 2003, 2017లో ÷నైల్ చేరినప్పటికీ.. తన సోదరి సెరెనా విలియమ్స్ చేతిలో ఖంగుతిన్నది. తాజా ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీలో వీనస్ సింగిల్స్‌లో ఓడిపోయినప్పటికీ.. ఎకటెరినా అలెక్సాండ్రోవాతో కలిసి డబుల్స్ విభాగంలో పోటీపడుతుంది. పురుషుల సింగిల్స్‌లో స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాజ్ శుభారంభం చేశాడు. తొలి రౌండ్ మ్యాచ్‌లో అల్కరాజ్ 6 3,7 6(7 6), 6 2 తేడాతో ఆస్ట్రేలియా ప్లేయర్ ఆడమ్ వాల్ట్‌ను ఓడించాడు. జర్మనీకి చెందిన యానిక్ హాన్ఫ్‌మాన్‌తో అతను రెండో రౌండ్‌లో ఆడనున్నాడు. గత నాలుగు ఆస్ట్రేలియా ఓపెన్ గ్రాండ్ స్లామ్ టోర్నీల్లో అల్కరాజ్‌కు నిరాశే ఎదురైంది. అతను క్వార్టర్గ్ ÷నైల్స్ కూడా ధాటలేదు. గతేడాది నొవాక్ జకోవిచ్ చేతిలో ఓడిన అల్కరాజ్.. అంతకుముందు అలెగ్జాండర్ జ్వెరెవ్ చేతిలో ఖంగుతిన్నాడు. ఈ సారి ఆస్ట్రేలియా ఓపెన్‌లో విజేతగా నిలిస్తే.. ఏడు గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచిన అతి పిన్న వయస్కుడిగా నిలుస్తాడు. 24 ఏళ్ల వయసులో రాఫెల్ నాదల్, 23 ఏళ్ల వయసులో బోర్గ్ ఈ ఫీట్ సాధించారు.



# వరుణ్‌తేజ్ మూవీ కొరియన్ కనకరాజు

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' పై అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ హారర్ కామెడీ-ఫాంటసీ ఎంటర్‌టైనర్ నుంచి తాజాగా విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా పై క్రేజ్‌ను మరింత పెంచింది. వరుణ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా ప్రాజెక్ట్ టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేయగా, అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమాతో వరుణ్ తేజ్ తొలిసారిగా హారర్ ఫాంటసీ జానర్‌లో అడుగుపెడుతున్నారు. గ్లింప్స్‌లో ఆయన మాస్ లుక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విదేశాల్లోని ఒక పోలీస్ స్టేషన్ నేపథ్యంలో సాగే సన్నివేశంలో, కమెడియన్ సత్యను పోలీసులు కొడుతుండటం, ఆ సమయంలో కామెడీ ట్రాక్ నడుస్తూనే హీరో స్టైలిష్‌గా ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు హుషారును కలిగిస్తోంది. 'వీడు మన కనకరాజు కాదమ్మో' అంటూ సత్య చెప్పే డైలాగ్‌కు, 'నేను తిరిగొచ్చేశా' అంటూ వరుణ్ తేజ్ కొరియన్ భాషలో ఇచ్చే కౌంటర్ ప్రత్యేకంగా హైలైట్ అవుతోంది. ఈ సన్నివేశం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. అలాగే సీనియర్ నటి తులసి, కమెడియన్ సత్య కీలక పాత్రల్లో కనిపించనున్నారు. యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమాను భారీ స్థాయిలో సంయుక్తంగా నిర్మిస్తున్నారు. లెజెండరీ కంపోజర్ తమన్ స్వరాలు సమకూరుస్తున్నారు. వరుణ్ తేజ్ ? తమన్ కాంబోలో గతంలో వచ్చిన 'తొలిప్రేమ' సినిమా మ్యూజికల్‌గా పెద్ద హిట్ కావడంతో, ఈ సినిమాపై కూడా మ్యూజిక్ పరంగా భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న ఈ సినిమాను సమ్మర్ సీజన్‌లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వరుణ్ తేజ్‌కు సరైన కమర్షియల్ హిట్ పడకపోవడంతో, 'కొరియన్ కనకరాజు'తో ఆయన బలమైన కమ్‌బ్యాక్ ఇస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. హారర్, కామెడీ, ఫాంటసీ అంశాలను మేళవిస్తూ రూపొందుతున్న ఈ సినిమా, వరుణ్ తేజ్ కెరీర్‌లో ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలుస్తుందేమో అన్న అంచనాలు ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి.




# సెకండ్ ఇన్నింగ్స్‌లో రేణూదేశాయ్

టాలీవుడ్ ప్రేక్షకులకు రేణు దేశాయ్ పేరు ప్రత్యేక పరిచయం అవసరం లేదు. సెకండ్ ఇన్నింగ్స్‌లో భాగంగా ఆమె కీలక పాత్రలకే ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగుతున్నారు. రవితేజ హీరోగా నటించిన టైగర్ నాగేశ్వరరావు సినిమాలో కనిపించిన రేణు దేశాయ్, ఆ తర్వాత కూడా పలు అవకాశాలు తనను వెతుక్కుంటూ వచ్చినట్టు ఇటీవల వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన రేణు దేశాయ్, సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన సర్కారు వారి పాట సినిమాలో తనకు అవకాశం వచ్చిందని తొలిసారిగా వెల్లడించారు. ఆ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం దర్శక నిర్మాతలు తనను సంప్రదించారని, కథ, పాత్ర రెండూ తనకు బాగా నచ్చాయని ఆమె చెప్పారు. నటించాలనే ఆసక్తి కూడా ఉన్నప్పటికీ, కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల ఆ అవకాశాన్ని వదులుకోవాల్సి వచ్చిందని తెలిపారు. అయితే ఆ కారణాలేమిటన్నది మాత్రం ఆమె స్పష్టంగా చెప్పలేదు. ఆ విషయాలు బయటపెడితే అనవసరమైన వివాదాలు చెలరేగే అవకాశం ఉందని భావించి మౌనంగా ఉండటం మంచిదని నిర్ణయించుకున్నట్టు రేణు చెప్పారు. ఈ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు మొదలయ్యాయి. నిజంగా వ్యక్తిగత సమస్యలే కారణమా? లేక ఆ అవకాశాన్ని చేజార్చిన మరో నేపథ్యం ఉందా? అనే చర్చ నడుస్తోంది. మహేష్ బాబు సినిమాలో రేణు దేశాయ్ కనిపించలేకపోవడం అభిమానులను నిరాశపరిచినా, ఆమె సెకండ్ ఇన్నింగ్స్‌పై మాత్రం అంచనాలు పెరుగుతున్నాయి. టైగర్ నాగేశ్వరరావు తర్వాత తాజాగా బ్యాడ్ గర్ల్స్ సినిమాలో కీలక పాత్రలో నటించి మరోసారి తన నటనతో ఆకట్టుకున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో ఆమె ప్రయాణం ఇప్పుడు కొత్త దిశగా సాగుతోందన్నది అభిమానుల అభిప్రాయం.



# అందరినీ ప్రేమించే తత్వం భారత్ సొంతం

## ఎఆర్ రహమాన్ వ్యాఖ్యలను విభేదించిన తస్లీమా నస్రీన్





తాను ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు తగ్గాయని, మారిన అధికార సమీకరణాలు కూడా అందుకు ఓ కారణం కావొచ్చని ఆస్కార్ అవార్డు గ్రహీత, సంగీత దర్శకుడు ఏఆర్ రెహ్మాన్ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఆ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ చేసిన వ్యాఖ్యలను బాలీవుడ్ ప్రముఖులతో సహా అందరూ ఖండిస్తున్నారు. తాజాగా సంచలన రచయిత తస్లీమా నస్రీన్ కూడా స్పందించారు. ఆమె తన ఎక్స్ అకౌంట్‌లో ఓ పోస్టు చేశారు. ఏఆర్ రెహ్మాన్ మనోవేదనను ఆమె తప్పుపట్టారు. రెహ్మాన్ ముస్లిం వ్యక్తే అని, భారత్‌లో ఆయన ఓ ఫేమస్ వ్యక్తి అని, ఇతర ఆర్టిస్టులకన్నా ఆయన సంపాదన ఎక్కువే అని, బహుశా సంపన్న సంగీత దర్శకుడు అయి ఉంటారని, కానీ ముస్లిం కావడం వల్లే బాలీవుడ్‌లో అవకాశాలు రావడం లేదని రెహ్మాన్ ఫిర్యాదు చేస్తున్నారని ఆమె చెప్పారు. బాలీవుడ్‌లో షారూక్ బాద్‌షా అని, సల్మాన్, ఆమిర్, జావిద్ అక్తర్, షబానా అజ్మీ అందరూ సూపర్ స్టార్లే అని ఆమె తెలిపారు. సంపన్నులు, ఫేమస్ వ్యక్తులకు ఎక్కడ ఇబ్బందికర పరిస్థితులు ఉండవని, ప్రాంతం ఏదైనా, కులం ఏదైనా, వర్గం ఏదైనా సమస్య ఉండదని తస్లీమా అన్నారు. కానీ నాలాంటి పేదలకు సమస్యలు ఉంటాయన్నారు.తాను హేతువాదినని, ఎక్కడకు వెళ్లినా సమస్యలు ఎదుర్కొన్నట్లు చెప్పారు. కానీ ఏఆర్ రెహ్మాన్‌ను హిందువులు, ముస్లింలు, బౌద్ధులు, క్రైస్తవులు, హేతువాదులు విశ్వసిస్తారని, ఆయన మీద జాలిపడే సందర్భం కాదు అన్నట్లు తస్లీమా నస్రీన్ అన్నారు.

# హ్యాట్రిక్‌కి ఒక్క అడుగు దూరంలో!

అందాల మీనాక్షి చౌదరి మంచి విజయంతో కొత్త ఏడాదిలోకి గ్రాండ్ గా అడుగు పెట్టింది. సంక్రాంతి కానుకగా రిలీజ్ అయిన -అనగనగా ఒక రాజు- తో డీసెంట్ హిట్ అందుకుంది. ఇందులో మీనాక్షి పాత్రకు మంచి పేరొచ్చింది. మరి ఈ విజయంతో ఎలాంటి అవకాశాలు అందుకుంటుందో చూడాలి. గత ఏడాది సంక్రాంతికి కూడా అమ్మడు -సంక్రాంతికి వస్తున్నాం-తో భారీ విజయాన్నే అందుకుంది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా 300 కోట్ల వసూళ్లనే సాధించింది. కానీ ఆ తర్వాత నటిగా మాత్రం బిజీ కాలేకపోయింది. అక్కడో కారణం ఉంది. హీరోయిన్ పరంగా ఆ సినిమా క్రెడిట్ అంతా ఐశ్వర్యా రాజేష్ కొట్టేసింది. కానీ ఆ సక్సెస్ తో ఐశ్వర్య కూడా బిజీ కాలేదు. మరి తాజా సక్సెస్ తోనైనా మీనాక్షి బిజీ అవుతుందా? అన్నది చూడాలి. కానీ లైనప్ పరంగా చూస్తే? మీనాక్షి చౌదరి హ్యాట్రిక్ విజయానికి ఒక్క అడుగు దూరంలో ఉంది. -సంక్రాంతికి వస్తున్నాం-, -అనగనగా ఒక రాజు-తో బ్యాక్ టూ బ్యాక్ విజయాలు అందుకుంది. అమ్మడి ఖాతాలో మరో విజయం పడితే హ్యాట్రిక్ నమోదైనట్లే. అందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి. ప్రస్తుతం నాగచైతన్య హీరోగా నటిస్తోన్న మిస్టికల్ థ్రిల్లర్ -వృషకర్మ-లో హీరోయిన్ గా నటిస్తోంది. కార్తీక్ వర్మ దండు దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. -విరూపాక్ష-తో ఫ్లాప్ ల్లో ఉన్న సాయితేజ్ కు సరికొత్త ఇమేజ్ తీసుకొచ్చిన దర్శకుడతను. -విరూపాక్ష- బాక్సాఫీస్ వద్ద 100 కోట్ల వసూళ్లను సాధించింది.ఆ తర్వాత మరే సినిమా డైరెక్ట్ చేయకుండా -వృషకర్మ-పైనే పని చేసాడు. ఈ సినిమా ను కూడా కార్తీక్ చెక్కుతున్నాడు. చైతన్యకు బ్లాక్ బస్టర్ ఇవ్వాలనే కసితో పనిచేస్తున్నాడు. ఇందులో నాగచైతన్య సాహసకుడి పాత్రలో కనిపించనున్నాడు. మీనాక్షి చౌదరి పాత్రకు అంతే ప్రాధాన్యత ఉంది. దీంతో ఈ సినిమా విజయం సాధిస్తే? మీనాక్షి ఖాతాలో హ్యాట్రిక్ నమోదవుతుంది. మీనాక్షి బ్యూటీ రేసులో వెనుకబడటానికి ప్రధాన కారణం ఒకటుంది. అమ్మడు గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుం ది. పెదవి ముద్దులు..ఇంటిమేట్ సీన్స్ అంటే నో చెబుతుంది. డీసెంట్ రోల్స్ మినహా ప్రయోగాలకు వెనుకా డుతుంది. కానీ ఉన్న కాంపిటీషన్‌లో వెనక్కి తగ్గితే అవకాశాలు అందుకోవడం కష్టం అని తెలిసినా? ఛాన్స్ తీసు కోవడం లేదు. మరి కొత్త ఏడాది ఏమైనా కొత్తగా ఆలోచిస్తుందేమో చూడాలి.



# దుల్కర్ హీరోయిన్ సాత్విక గ్లింప్స్ విడుదల


దుల్కర్ సల్మాన్ హీరోగా పవన్ సాధినేని తెరకెక్కిస్తోన్న చిత్రం 'ఆకాశంలో ఒక తార'. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుగుతోంది. తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌ను పరిచయం చేశారు. సాత్విక వీరవల్లి ఇందులో కథానాయికగా నటించనున్నట్లు తెలుపుతూ గ్లింప్స్ విడుదల చేశారు. కనీస వసతులు కూడా లేని పల్లెటూరిలో పుట్టిన అమ్మాయి తన కలలను ఎలా సాధించుకుంది అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందనున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. వేసవి కానుకగా ఈ సినిమా విడుదల కానుంది.

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 9666052221**

TGTEL/25/A1737 | NETI SAKSHI

# గెలిచినా ఓడినా ప్రజల వెంటే మా ప్రయాణం

- బద్దం శ్యామల రాఘవరెడ్డి




**నేటి సాక్షి - భీమారం:** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు హామీలు ఇవ్వడం, వాటిని అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేయడం సర్వసాధారణమే. అయితే భీమారం మండల కేంద్రంలో సర్పంచ్ పదవికి పోటీ చేసిన బద్దం శ్యామల రాఘవరెడ్డి మాత్రం "గెలిచినా ఓడినా ప్రజల వెంటే ఉంటాం" అన్న తన మాటను కార్యరూపంలో చూపించారు. భీమారం మండల కేంద్రానికి ప్రతిమ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేయించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రారంభంలో ఈ అంబులెన్స్ ద్వారా భీమారం ప్రజలు జగిత్యాల, కోరుట్ల, కరీంనగర్ ప్రాంతాలకు మెరుగైన వైద్యం కోసం సద్వినియోగం చేసుకున్నారు కానీ 2024 డిసెంబర్ 31న భీమారం మండల కేంద్రంలో జరిగిన ఓ ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని జగిత్యాల తరలిస్తుండగా అంబులెన్స్ బోర్లాపడింది. ఈ ప్రమాదంలో అంబులెన్స్‌లో ఉన్నవారికి స్వల్ప గాయాలు కాగా, మొదట ప్రమాదానికి గురైన వ్యక్తి దురదృష్టవశాత్తు మృతి చెందాడు. ఈ ఘటన అనంతరం అంబులెన్స్ మరమ్మతుల్లేక మూలన పడిపోయి పాడయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితిని గమనించిన సర్పంచ్ అభ్యర్థి బద్దం శ్యామల రాఘవరెడ్డి, "అంబులెన్స్ మరమ్మతులకు అయ్యే మొత్తం ఖర్చును తానే భరిస్తా" అని ప్రజలకు హామీ ఇచ్చారు. చెప్పిన మాటను మరువకుండా, సుమారు లక్ష రూపాయల వ్యయంతో అంబులెన్స్‌కు పూర్తిస్థాయి మరమ్మతులు చేయించి మళ్లీ సేవలోకి తీసుకువచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే హామీలు ఇచ్చి, అనంతరం ప్రజలను మర్చిపోతున్న నాయకుల మధ్య శ్యామల రాఘవరెడ్డి చేసిన ఈ సేవ ప్రశంసనీయమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గెలిచినవారే కాదు, ఓడినవారు కూడా ప్రజలకు సేవ చేయగలరని ఆయన నిరూపించారని పలువురు కుల సంఘాల నాయకులు, యువకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బద్దం శ్యామల రాఘవరెడ్డి మాట్లాడుతూ, "ఎన్నికల్లో గెలుపు కోసమే కాదూ గెలిచినా, ఓడినా గ్రామానికి సేవ చేయాలన్నదే మా సిద్ధాంతం. అన్ని హామీలు నెరవేర్చకపోయినా, మా వంతుగా సాధ్యమైన ప్రతి పనిని ప్రజల కోసం చేస్తాం. భీమారం మా కన్నతల్లి లాంటి గ్రామం" అని పేర్కొన్నారు. అంబులెన్స్ మరమ్మతులతో భీమారం ప్రజలకు మళ్లీ అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి రావడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సిబ్బంది ఆరోగ్య సంరక్షణే మా ప్రాధాన్యత






- జిల్లా పోలీస్ కార్యాలయంలో మెగా ఉచిత వైద్య శిబిరం
- ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా

**నేటి సాక్షి - వికారాబాద్:** వికారాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం, జిల్లా పోలీస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో పోలీస్ అధికారులు, సిబ్బంది, హోంగార్డులు మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన మెగా ఉచిత ఆరోగ్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, జిల్లా ఏఆర్ విభాగం సిబ్బంది, హోంగార్డులు మరియు వారి కుటుంబ సభ్యులకు భారీ స్థాయిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. విధి నిర్వహణలో నిరంతరం మానసిక, శారీరక ఒత్తిడికి లోనయ్యే పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, వారిలో ధైర్యం, దృఢత్వాన్ని పెంపొందించడమే ఈ శిబిరం ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ తెలిపారు.

### విస్తృత వైద్య పరీక్షలు

శిబిరంలో భాగంగా నిపుణులైన వైద్య బృందం ద్వారా ఈసీజీ, రక్తపోటు (బీపీ), షుగర్ స్థాయిలు, బాడీ మాస్ ఇండెక్స్ (దీవీ×), హృదయ స్పందన రేటు వంటి ప్రాథమిక పరీక్షలతో పాటు జనరల్ ఫిజీషియన్, గైనకాలజిస్ట్, ఆర్థోపెడిక్, కార్డియాలజిస్ట్, డెంటల్, కంటి పరీక్షలను అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించారు. కేవలం పోలీస్ సిబ్బందికే కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు తదుపరి చికిత్సకు అవసరమైన సూచనలు అందించారు.

### ఎస్పీ సందేశం

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం. సమాజ రక్షణలో అహర్నిశలు శ్రమించే పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ప్రజలకు వేగవంతమైన, సమర్థవంతమైన సేవలు అందించడం సాధ్యమవుతుంది" అని పేర్కొన్నారు. మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న పని ఒత్తిడి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, తగినంత విశ్రాంతి తీసుకోవాలని ఆమె సూచించారు. జబ్బు వచ్చినప్పుడు మాత్రమే కాకుండా, ముందస్తు వైద్య పరీక్షల ద్వారా భవిష్యత్తులో తలెత్తే అనారోగ్య సమస్యలను ఆదిలోనే నివారించవచ్చని తెలిపారు.

### పాల్గొన్న అధికారులు

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి స్వర్ణ కుమారి, డీఆర్‌సీబీ డీఎస్పీ జానయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఏఓ ఖాజా మొహినోద్దీన్ పాల్గొన్నారు. అలాగే ప్రముఖ వైద్యులు సత్యనారాయణ, రాజశేఖర్ రెడ్డి, జగదీష్, చంద్రకాంత్, చిరంజీవి తమ సేవలను అందించారు. ప్రభుత్వ ఆసుపత్రి, కంటినెంటల్, డాక్టర్ ఐ అగర్వాల్, మాక్స్ విజన్, శ్రీ సాయి డెంటల్ ఆసుపత్రుల వైద్యులు, సిబ్బంది శిబిరంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్, పలువురు సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. తమ సంక్షేమం కోసం ఇలాంటి కార్యక్రమం నిర్వహించినందుకు పోలీస్ సిబ్బంది ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# కలెక్టర్ అమ్మ...బిల్లు మంజూరు చేయండి



- బిల్లు కోసం ఎదురుచూస్తున్న బాధితుడు బాలరాజ్..ముగ్గుల ద్వారా POSH చట్టం-2013పై అవగాహన

**నేటి సాక్షి, మరికల్,(ఇమామ్ సాబ్):** నారాయణపేట కలెక్టర్ జిల్లా అమ్మ ఇందిరమ్మ ఇల్లు బిల్లు మంజూరు చేయాలంటూ బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. సోమవారం నాడు నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంత్రోని పల్లి గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరు అయిందని బాలరాజు మరికల్ లో స్థానిక విలేకరులతో తెలిపారు . ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరు నెలల కింద మొదటి విడత కింద ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని ఆయన వివరించారు. నేటికీ ఇందిరమ్మ ఇల్లు బిల్లు రాలేదని. అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోవడం లేదంటూ ఆయన తెలిపారు. ప్రతిసారి అధికారులు అడిగితే కొలతలు కొలతలు అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన వివరించారు. ఇంటి నిర్మాణం కోసం అప్పులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నదఅన్నారు. మండల అధికారులకు విన్నవించిన ఏమి పట్టించుకోవడం లేదన్నారు. ఇందిరమ్మ బిల్లు కోసం ఎదురు చూస్తున్నామని బాధితుడు బాలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా నారాయణపేట జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న ఇందిరమ్మ బిల్లును మంజూరు చేయాలని బాధితులు మండల అధికారులను కోరుతున్నారు.

# రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన

**'అరైవ్, అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రమాదాల నివారణ**

**మోకిల సీఐ బి. వీరబాబు**




**నేటి సాక్షి శంకర్‌పల్లి:** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో చేపట్టిన "అరైవ్, అలైవ్ (Arrive Alive)" కార్యక్రమంలో భాగంగా సోమవారం మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోకిల పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. వీరబాబు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలకు గురైన బాధిత కుటుంబాలను పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి, వారితో ముఖాముఖి చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ చర్చల్లో బాధిత కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదాల కారణంగా తాము ఎదుర్కొంటున్న మానసిక వేదన, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ జీవనంపై పడిన తీవ్ర ప్రభావాలను పోలీస్ అధికారుల ముందు వివరించారు. ప్రమాదాలు ఒక్క క్షణంలోనే కుటుంబాలను ఎలా ఛిన్నాభిన్నం చేస్తున్నాయో, కుటుంబ పెద్దలను కోల్పోవడం వల్ల ఎదురయ్యే కష్టాలను వారు భావోద్వేగంగా తెలియజేశారు. బాధితుల అనుభవాలను విన్న అనంతరం పోలీస్ అధికారులు మాట్లాడుతూౌ రోడ్డు ప్రమాదాలు కేవలం ప్రాణ నష్టానికే కాకుండా, కుటుంబాల జీవితాలను శాశ్వతంగా మార్చేస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ బి. వీరబాబు మాట్లాడుతూ, అధిక వేగాన్ని నియంత్రించాలి.మద్యం సేవించి వాహనాలు నడపకూడదు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలి. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి. అని స్పష్టం చేశారు. "అరైవ్, అలైవ్" కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రతి ఒక్కరూ సురక్షితంగా తమ గమ్యస్థానానికి చేరుకోవాలనే ఉద్దేశంతో పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని బాధిత కుటుంబ సభ్యులు అభినందిస్తూ, తమ అనుభవాల నుంచి ప్రజలు పాఠాలు నేర్చుకుని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి, జాగ్రత్తగా వాహనాలు నడిపి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. రోడ్డు భద్రతపై సమాజంలో అవగాహన పెంచి, అమూల్యమైన ప్రాణాలను కాపాడాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజలతో పోలీస్‌ల మధ్య ఉన్న బలమైన అనుబంధాన్ని మరోసారి చాటింది. ఈ కార్యక్రమంలో ఎస్సై కోటేశ్వరరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పశుసంపదను పరిరక్షించుకోవా



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** రైతులు పశుసంపదను పరిరక్షించుకోవాలని మండల పశువైద్యాధికారి ,పవన్ కుమార్ తెలిపారు సోమవారం మండలంలోని చిన్న కొండా మరి ఏ కొత్తకోట పంచాయతీ అగ్రహారం గ్రామాలలో ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత బస్సు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా పవన్ కుమార్ ప్రసంగిస్తూ ఈనెల 19 నుంచి 31 వరకు మండలంలోని 19గ్రామ పంచాయతీలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు, ఈ వైద్య శిబిరాల్లో గొర్రెలు మేకలు దూడలకు నట్టల నివారణ మందులు చూడు నిలవని పశువులకు అవసరమైన గర్భకోశ పరీక్షలు జరిపి మందులను సూచనలు చేయడం జరుగుతుందన్నారు, 85% సబ్సిడీపై పశు బీమా పథకం ద్వారా ఆవులు గేదలు, గొర్రెలు మేకలకు బీమా చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు ,ఈ అవకాశాన్ని పాడి రైతులు వినియోగించుకోవాలని కోరారు చిన్న కొండ మరి అగ్రహారం నందు జరిగిన పశువైద్య శిబిరాలలో 282 పశువులకు బూటాక్స్ స్ప్రే చేయడం జరిగిందన్నారు, జీవాలకు నటల నివారణ మందులను 400 వాటికి త్రాపించడం జరిగిందన్నారు పశుసంవర్ధక శాఖ అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించామన్నారు, ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గోవర్ధన్ హరిత కుమారి మౌనిక రెడ్డి ప్రసాద్ హరీష్ పాటి రైతులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి సిద్ధంగా ఉన్నాం....

**బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రావులపాటి రవి శంకర్**



**నేటిసాక్షి, నల్లగొండ:** జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు, మరియు ఒక కార్పొరేషన్ పరిధిలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఫొటోకి సిద్ధంగా ఉన్నామని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రావులపాటి రవి శంకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో బీఎస్పీ జోనల్ ఇన్‌చార్జి కత్తుల కాన్షీరామ్ తో కలసి జిల్లా అధ్యక్షులు రావులపాటి రవి శంకర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జరగనున్న స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో ఏనుగు గుర్తుపై జిల్లాలో మొత్తం 427 వార్డుల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం బీఎస్పీ జోనల్ ఇన్‌చార్జి కత్తుల కాన్షీరామ్ మాట్లాడుతూ, బహుజనుల సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం, పారదర్శక పాలన లక్ష్యంగా బహుజన్ సమాజ్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ముందుకు వెళ్తుందని స్పష్టం చేశారు. ప్రజలు ఏనుగు గుర్తును ఆశీర్వదించి బహుజనుల పాలనకు మార్గం సుగమం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా బాధ్యులు, సీనియర్ నాయకులు ఎన్నికల పర్యవేక్షణ కమిటీ సభ్యులు వంటేపాక యాదగిరి, నియోజకవర్గ స్థాయి నాయకులు, పార్టీ సీనియర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ దొడ్డ నరసయ్య వర్ధంతి




**నేటి సాక్షి చిలుకూరు:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డ నరసయ్య 27వ వర్ధంతిని చిలుకూరు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డ నరసయ్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు అనంతరం మండల అధ్యక్షుడు.. మండవ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నాడు నిజాం నవాబుకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డ నరసయ్య దలకమాండర్ గా బాధ్యతలు నిర్వహించారని 1941 లో రావినారాయన రెడ్డి అధ్యక్షత న చిలుకూర్ లో జరిగిన ఆంధ్ర మహాసభ కార్యక్రమములో వాలంటీర్ గ పనిచేసిన దొడ్డ నరసయ్య సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితుడై 1942 సవత్సరములో పార్టీ సబ్యత్వం పొంది....నిజాం వ్యతిరేక ఉద్యమం,తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని భూస్వాముల గుండాలు కౌలు పేరుతో చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహా ఉద్యమకారుడు.

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి షేక్ సాహెబ్ అలీ, దొడ్డ రమేష్, చిలువేరు ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, పిల్లుట్ల కనకయ్య, కస్తూరి సైదులు, కొండ కోటయ్య కట్టెకోల నాగేశ్వర్ రావు, వడ్డేపల్లి కోటేష్, పోలేబోయిన గంగాధర్, కస్తూరి సత్యం, దొడ్డ నాగేశ్వర్రావు, కొడారు శ్రీను, పిల్లుట్ల కృష్ణయ్య, కట్టెకోల చంద్రయ్య, అనంతుల రాము,కడారు మధు, మల్లెపంగు సూరిబాబు, జాన్ పాషా, కొండలు, దొంతగాని వీరస్వామి, సైదులు,ముత్యాలు , తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

**● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.**



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు, ఇంచార్జి అదనపు కలెక్టర్ రాజేశ్వరి (రెవిన్యూ), సుధీర్ (లోకల్ బాడీ), జిల్లా రెవెన్యూ అధికారి మంగి లాల్, డి.ఆర్.డి.ఏ. శ్రీనివాస్, కలెక్టరేట్ ఏ.ఓ. పర్వీన్ ఖాతున్, కలెక్టరేట్ రెవిన్యూ శాఖ సిబ్బంది. తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగులు తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ గారిచే క్యాలెండర్ ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, TNGOs ప్రెసిడెంట్ సెక్రటరీ, వికారాబాద్ జిల్లా తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, ఉపాధ్యక్షులు సంయుక్త కార్యదర్శులు, సహాయ అధ్యక్షులు, కార్య నిర్వాహక కార్యదర్శులు, ప్రచార కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, పాల్గొన్నారు.

# ప్రజా పరిష్కార వేదికకు వినతులు.



**● కమిషనర్ ఎన్. మౌర్య.**

**నేటి సాక్షి తిరుపతి:**తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 25 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 11 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్లు నరసింహ ఆచారి, నరేంద్రలు కమిషనర్ ను కోరారు. కాగా భవానీ నగర్ నందు ఆక్రమణ నిర్మాణం తొలగించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, మంగళం గరుడద్రి నగర్, రేణిగుంట శ్రీనివాసపురం లో సిసి రోడ్లు, డ్రైనేజి కాలువలు నిర్మించాలని, 50 వార్డులోని డి మార్ట్ వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, ఏపీ హౌసింగ్ కాలనీలో వర్కర్స్ మరోచోటకు మార్చారు పరిశీలించాలని, శాంతి నగర్ లో అక్రమ నిర్మాణాలు అరికట్టాలని, పద్మావతి పారకులో ఆట వస్తువులు బాగు చేయాలని, జీవకోన అంబేద్కర్ విగ్రహం వద్ద చిరు వ్యాపారులు రోడ్డు ను ఆక్రమించారు తొలగించాలని, అంకురా హాస్పిటల్ సమీపంలో చెత్త కుప్పలు, రోడ్లు శుభ్రం చేయాలని, కాటన్ మిల్ వద్ద రోడ్డు బాగు చేయాలని, శ్రీదేవి కాంప్లెక్స్ పక్కన, టిటిడి పరిపాలన భవనం పక్కన వేసిన రోడ్లలో వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు తగు చర్యలు చేపట్టాలని, సినిమా థియేటర్ లలో పార్కింగ్ వసూలు పై చర్యలు చేపట్టాలని, రాఘవేంద్ర నగర్ లో యూడీఏస్ లీకేజీ అరికట్టాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్,డిసిపి ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# చిన్న పరిశ్రమలకు బలమైన మద్దతు

**● "రా మెటీరియల్ అసిస్టెన్స్ స్కీమ్" : తిరుపతి ఎంపీ గురుమూర్తి**



**నేటి సాక్షి, తిరుపతి:** కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ (చీూ×జ) ద్వారా అమలు చేస్తున్న "రా మెటీరియల్ అసిస్టెన్స్ స్కీమ్" సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (మీూవీజు) ఎంతో ఉపయోగకరమైన పథకమని తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తి తెలిపారు. దేశీయంగా లేదా విదేశాల నుంచి ముడి సరుకులు కొనుగోలు చేసేందుకు నిధుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు ఈ పథకం పెద్ద ఊరటనిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ్ ఆధార్ లేదా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ కలిగిన తయారీ, సేవారంగ ఎంఎస్ఎంఈ యూనిట్లు ఈ పథకానికి అర్హులని, అయితే ట్రేడింగ్ కార్యకలాపాలకు మాత్రం ఈ పథకం వర్తించదని స్పష్టం చేశారు. ఎన్ఎస్ఐసి ద్వారా 90 నుంచి 180 రోజుల వరకు క్రెడిట్ సదుపాయం అందించబడుతుందని, భారీగా ముడి సరుకులు కొనుగోలు చేయడం వల్ల ధరల్లో లభించే తగ్గింపు ప్రయోజనం ఎంఎస్ఎంఈలకు అందుతుందని ఎంపీ తెలిపారు. అలాగే దిగుమతి ముడి సరుకుల విషయంలో లెటర్ ఆఫ్ క్రెడిట్ వంటి ప్రక్రియలను ఎన్ఎస్ఐసి నిర్వహించడం వల్ల పరిశ్రమలకు మరింత సౌలభ్యం కలుగుతుందని చెప్పారు. ఈ పథకం ద్వారా ఎంఎస్ఎంఈలు నాణ్యమైన ఉత్పత్తుల తయారుపై మరింత దృష్టి సారించే అవకాశం లభిస్తుందని, అర్హులైన యూనిట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పరిశ్రమలను అభివృద్ధి పరుచుకోవాలని ఎంపీ గురుమూర్తి పిలుపునిచ్చారు. ఈ పథకానికి సంబంధించిన మరిన్ని వివరాలు, దరఖాస్తు విధానానికి wwwnsiccoin వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ పథకం అమలుతో స్థానిక ఉపాధి అవకాశాలు పెరిగి, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు.

# విజేతలకు బహుమతుల ప్రదానం

**ఎస్ఐ పి. తిరుపాలు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి**

**కే. వెంకటస్వామి, రిటైర్డ్ పీడీ శివలక్ష్మి రెడ్డి చేతుల మీదుగా బహుమతులు**




**నేటి సాక్షి పాములపాడు:** మండల కేంద్రం పాములపాడులో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నిర్వహించిన ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు కురువ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌కు 52 జట్లు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాములపాడు ఎస్ఐ పి. తిరుపాలు, రిటైర్డ్ ఎంప్లాయిమెంట్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కే. వెంకటస్వామి, రిటైర్డ్ సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ శివలక్ష్మి రెడ్డి హాజరై గెలుపొందిన జట్లకు నగదు బహుమతులు, ట్రోఫీలను అందజేశారు. అలాగే శ్రీ వివేకానంద విద్యావిహార్ హైస్కూల్ కారస్పాండెంట్ ఆర్ఎస్ఆర్ గోపాల్, మమత క్లినిక్ డాక్టర్ ఎం. రాజు, వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ ఓనర్ నాగరాజు, ఎస్‌పీఎల్‌వీ కన్‌స్ట్రక్షన్స్ ఓనర్ రంజిత్, ప్రిన్స్ టైలర్ లింగారెడ్డి, డిష్ రామచంద్ర, గాండ్ల సురేష్, భీమవరం వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. మొదటి బహుమతి: బ్రాహ్మణకొట్కూరు టీం – రూ.30,000 నగదు & ట్రోఫీ రెండో బహుమతి: జాక్ స్పారో టీం – రూ.20,000 నగదు & ట్రోఫీ మూడో బహుమతి: పారుమంచాల టీం – రూ.10,000 నగదు & ట్రోఫీ నాలుగో బహుమతి: పాములపాడు టీం – రూ.5,000 నగదు & ట్రోఫీ గ్రామీణ క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఈ టోర్నమెంట్‌ను పాములపాడు ఆర్గనైజర్లు తొమ్మిది రోజుల పాటు క్రమశిక్షణతో, సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాములపాడు క్రికెట్ సీనియర్ క్రీడాకారులు రసూల్, హనుమంతరావు, బషీర్, ఇస్మాయిల్, శాంతన్న, శంకరయ్య, ఇజ్రాయిల్, రామాచారి, దక్షిణామూర్తితో పాటు ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి వచ్చిన క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అలుగునూర్ ప్రజలారా..ఆశీర్వదించండి...

**మీ ఆశీస్సులతో పోటీ చేస్తున్న..**

**అవకాశమిచ్చి గెలిపించండి : ముంజ శ్రీకాంత్ గౌడ్**



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** కరీంనగర్ కార్పొరేషన్ లోని అలుగునూర్ 8వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా ముందుకు వస్తున్న తనను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని అలుగునూర్ వాసులను వేడుకుంటున్నాడు యువ నాయకుడు ముంజ శ్రీకాంత్ గౌడ్. గ్రామ ప్రజలు, మిత్రుల ఆశీస్సులతో కార్పొరేటర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నాననీ, ప్రజల ఆశీర్వాదం తనపై ఉంచి గెలిపిస్తే కరీంనగర్ కు ముఖ ద్వారమైన డివిజన్ ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చాడు. డివిజన్ అభివృద్ధి కోసం ప్రత్యేక మేనిఫేస్టోను రిలీజ్ చేశారు. అలుగునూర్ డివిజన్ పరిధిలో ఆడబిడ్డ జన్మిస్తే రూ.10,116 డిపాజిట్ చేయిస్తానని చెప్పాడు. చౌరస్తా వద్ద ప్రయాణికులు, డివిజన్ ప్రజల సౌకర్యార్థం సులభ్ కాంప్లెక్స్ నిర్మించడమే కాకుండా బస్సు షెల్టర్లు ఏర్పాటు చేస్తానన్నాడు. డివిజన్ పరిధిలో కాలం చేసిన వారికి దహన సంస్కారాల ఖర్చుల కోసం రూ.5వేలు అందజేస్తానని తెలిపాడు. డివిజన్ లో శ్మశానవాటిక నిర్మాణం, ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల మంజూరుకు తనవంతు కృషి చేస్తానని చెప్పాడు. వీటితో పాటుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు, డ్రైనేజీ వ్యవస్థ, ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం వంటి 8 హామీలతో కూడిన మేనిఫెస్టో విడుదల చేశారు. పక్షపాతం లేకుండా పారదర్శక పాలన చేస్తూ, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండటమే కాకుండా హామీలను తూచా తప్పకుండా నెరవేర్చేందుకు కృషి చేస్తానని వివరించాడు. ప్రజలు తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరాడు.

# సైబర్ నేరాలపై అవగాహన

**బ్యాంక్ సేవలు, ఆర్థిక అక్షరాస్యత,**



**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండల పరిధిలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో (వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ) సంస్థ వారు సోమవారం సర్పంచ్ సొల్లు అజయ్‌వర్మ ఆధ్వర్యంలో బ్యాంకు సేవలు, ఆర్థిక అక్షరాస్యత సామాజిక భద్రత పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల క్లెయిమ్ చేయకుండా ఉన్న పొదుపు ఖాతాల గురించి వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం ఎస్ బివై, పీఎం జెజెబివై, ఏపీవైలను అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని సూచించారు. ఎవరు కూడా ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల మోసాలకు గురి కావద్దని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 నంబర్‌కి కాల్ చేయాలని, నకిలీ లింకులు, ఆన్లైన్ మోసాలు, డిజిటల్ అరెస్టులు గురించి అవగాహన కల్పించారు మరియు విడ్స్ సంస్థ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చుక్కల్ల లక్ష్మయ్య, కొరివి నాగమ్మ, ఫీల్డ్‌అసిస్టెంట్ హన్మండ్ల యాదగిరి, పంచాయతీ కార్యదర్శి ఎస్‌బీఐ గునుకుల కొండాపూర్ బ్రాంచ్ మేనేజర్ వంశీధర్, విడ్స్ కౌన్సిలర్లు వినయ్, సురేందర్, నితిన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి



**నేటిసాక్షి : జగదేవపూర్:** ఉపాధి పనులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ జీ ఎస్ టీఏ సంతోష్ అన్నారు. సోమవారం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద మట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు పొలాలకు వెళ్లేందుకు మట్టి రోడ్డు నిర్మాణ పనులకు అవకాశం ఉందన్నారు. గ్రామంలోని ఆయా పొలాలకు వెళ్లే రైతులు దారులను బాగు చేసుకునేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూలీలకు పని కల్పించడంతో పాటు గ్రామంలో రైతులకు దారులకు ఇబ్బందులు తొలుగుతాయన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్ ఏ పార్వతి, పీ ఏ సీ ఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, నాయకులు అశోక్, ఎల్లారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, అంజిరెడ్డి, కర్ణాకర్ రెడ్డి, పరశురామ్, మహేందర్ రెడ్డి, లింగం, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి దయ వల్ల ప్రజలంతా సుభిక్షంగా వుండాలి

## దుబ్బాక కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి





**నేటి సాక్షి తొగుట.. వడ్డే నరసింహులు:** తొగుట మండలంలోని వెంకటరావుపేట గ్రామంలో మాఘ మాసం సందర్భంగా జరుగుతున్న గుట్టకింద శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం లో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సతీసమేతంగా స్వామి వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేంకటేశ్వర స్వామి వారి దయతో ప్రజలంతా పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి,మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్,గ్రామ పార్టీ అధ్యక్షులు వోలపు నారాయణ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉల్లెంగుల సాయి ముదిరాజ్, సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి,పంది రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బెజ్జనబోయిన రాములు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు మిద్దె సంతోష్,బెజ్జనబోయిన ప్రవీణ్,వార్డ్ సభ్యులు కల్లెపు భాను చందర్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొయ్యడి స్వామిచరణ్,నాయకులు పంది నర్సింలు, జంగపల్లి ఆంజనేయులు,ప్రశాంత్,రాజు,మురళి,నాగ, రామ్ చరణ్,స్వామి, కనకయ్య,విలేకర్లు రవీందర్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుని కుటుంబానికి ఆర్థిక భరోసా

## తోటి మిత్రుల మానవత్వం



**నేటి సాక్షి నందికొట్కూరు:** నందికొట్కూరు సి.ఎస్.ఐ. పాలెంకు చెందిన చెరుకు మారెన్న అలియాస్ భాస్కర్ మృతి చెందిన నేపథ్యంలో, ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు చిన్ననాటి మిత్రులు ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. నందికొట్కూరు మున్సిపాలిటీలో వాటర్‌మాన్‌గా పనిచేస్తున్న మారెన్న ఇటీవల మృతి చెందడంతో ఆయన భార్య జయమ్మ, ఇద్దరు కుమార్తెలు అంకిత, దివ్య తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవిషయం తెలుసుకున్న 1985–86 బ్యాచ్‌కు చెందిన 10వతరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రులు కలిసి కుటుంబానికి చేయూతనిచ్చారు. మిత్రులందరూ కలిసి రూ.65,000 నగదు, నిత్యావసర సరుకులు కలిపి మొత్తం సుమారు రూ.1 లక్ష విలువైన సహాయాన్ని సోమవారం ఉదయం 11 గంటలకు కుటుంబానికి అందజేశారు. అందరూ ఉన్నప్పుడు సహాయం చేయడం కాదు, ఇంటి పెద్దను కోల్పోయిన సమయంలో కుటుంబాన్ని ఆదుకోవడమే నిజమైన స్నేహమని మిత్రులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. వ్యక్తిగతంగా అందించిన సహాయం. వెంకటరమణ – రూ.20,000. శ్యామ్ సుందర్ – రూ.10,000. అలగనూరు శేఖర్ – రూ.5,000. బద్రీనాథ్ – రూ.4,000. సురేష్ రెడ్డి – రూ.4,000. రామయ్య – రూ.3,000,తో పాటు మొత్తం 24 మంది చిన్ననాటి మిత్రులు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు శ్యామ్ సుందర్, వై.కే. విజయుడు, కే. వెంకటేశ్వర్లు, అలగనూరు శేఖర్, కే. రాంభూపాల్ (సీనియర్ జర్నలిస్టు), బాల నాయుడు, కే. వెంకటరమణ తదితరులు మారెన్న కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు.

# సమ్మక్క-సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు





- గద్దెల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి
- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**నేటి సాక్షి, ధర్మారం:** పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించే సమ్మక్క-సారలమ్మ జాతరకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ధర్మారం మండలంలో పర్యటించిన మంత్రి, ఎంపీడీవో కార్యాలయంలో జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని జాతరకు వచ్చే భక్తుల సంఖ్యపై అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. దొంగతుర్తి గ్రామానికి సుమారు 11 వేల మంది, బోట్ల వనపర్తికి 9 వేల మంది, నందిమేడారానికి 6 వేల మంది, ధర్మారం గ్రామానికి 5 వేల మంది, కటికనపల్లికి 10 వేల మంది, కొత్తూరుకు 6 వేల మంది, ఎర్రగుంటపల్లికి 8 వేల మంది భక్తులు జాతరకు వచ్చే అవకాశముందని వివరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజన సంక్షేమ శాఖ ద్వారా 272 కోట్ల రూపాయలు కేటాయించి శాశ్వత నిర్మాణాలు చేపట్టినట్లు మంత్రి గుర్తు చేశారు. మేడారంలో క్యాబినెట్ సమావేశం నిర్వహించిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. ధర్మారం మండలంలో జాతర జరిగే గ్రామాలకు నలుగురు పంచాయతీ కార్యదర్శులను ఇన్ చార్జిలుగా నియమించామని, జనవరి 25 నుంచి ఫిబ్రవరి 3 వరకు భక్తుల రద్దీ అధికంగా ఉండనున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే మండల పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే గ్రామాలలో సమ్మక్క-సారలమ్మ గద్దెల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వాటికి ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి మంజూరు చేస్తామని తెలిపారు. అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు వెంటనే నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. రెండేళ్లకు ఒకసారి జరిగే జాతరకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో తరలివస్తారని, స్థానిక ప్రజాప్రతినిధులు, జాతర కమిటీలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జాతరకు తక్కువ సమయం ఉన్నందున అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు ప్రణాళికలతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు మంత్రి, జిల్లా కలెక్టర్‌తో కలిసి ధర్మారం మండల కేంద్రంలోని సమ్మక్క-సారలమ్మ గద్దెలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, తహసిల్దార్ డి. శ్రీనివాస్, ఎంపీడీవో వేముల సుమలత, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 111 జీవోకు తూట్లు అధికారులకు నోట్లు!



- గౌలిదొడ్డి లో యథేచ్ఛగా అక్రమ బహుళ అంతస్థుల నిర్మాణాలు

**నేటి సాక్షి :** నార్సింగి సర్కిల్ పరిధిలోని గౌలిదొడ్డి ప్రాంతంలో 111 జీవోను తుంగలో తొక్కుతూ అక్రమంగా సాగుతున్న బహుళ అంతస్థుల భవన నిర్మాణాలు అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా మారాయి. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా తీసుకొచ్చిన 111 జీవో కేవలం పుస్తకాలకే పరిమితమై, క్షేత్రస్థాయిలో మాత్రం అధికారుల మౌనసమ్మతితో ఉల్లంఘనలు యథేచ్ఛగా జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేకుండా, నిబంధనలను పక్కనపెట్టి బహుళ అంతస్థుల భవనాలు నిర్మిస్తున్నా సంబంధిత శాఖలు కళ్లుమూసుకుని వ్యవహరించడం వెనుక భారీ అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయా? అనే అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణను గాలికి వదిలేసి సాగుతున్న ఈ అక్రమాలకు తక్షణమే బ్రేక్ వేయకపోతే ప్రజా ఆగ్రహం తప్పదని గౌలిదొడ్డి వాసులు హెచ్చరిస్తున్నారు.

## అక్రమ నిర్మాణాల వెనుక రాజకీయ హస్తం?

**కొకాపేట్ మాజీ కౌన్సిలర్ పాత్రపై అనుమానాలు**

గౌలిదొడ్డిలో సాగుతున్న అక్రమ బహుళ అంతస్థుల భవన నిర్మాణాల్లో కొకాపేట్ మాజీ కౌన్సిలర్‌కు భారీ పాత్ర ఉందన్న అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి. 111 జీవోతో పాటు ఇతర నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక రాజకీయ అండదండలు ఉన్నాయా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాల్సిన వ్యవస్థే నిస్సహాయంగా కనిపించడం వెనుక మాజీ ప్రజాప్రతినిధుల ప్రభావమే పనిచేస్తోందన్న ఆరోపణలు స్థానికంగా తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు బయటపెట్టాలని స్థానిక ప్రజలు, పౌర సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

# సదర్‌మట్ బ్యారేజ్‌లో తీవ్ర వైఫల్యాలు

- బ్యారేజ్ పేరు మార్పు చేయాలి
- బద్దం గంగాధర్ రెడ్డి



**నేటి సాక్షి, మెట్‌పల్లి (దామ రాజేష్):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఇబ్రహీంపట్నంలో గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బీజేపీ నాయకులు బద్దం గంగాధర్ రెడ్డి సదర్‌మట్ బ్యారేజ్‌లో చోటుచేసుకున్న తీవ్ర లోపాలు, వైఫల్యాలపై ఘాటుగా విమర్శించారు. సదర్‌మట్ బ్యారేజ్ నిర్మాణం వల్ల 80 శాతం జగిత్యాల జిల్లా రైతుల భూములు, కేవలం 10–20 శాతం మాత్రమే నిర్మల్ జిల్లా రైతుల భూములు ప్రాజెక్టులో మునిగిపోయాయని ఆయన తెలిపారు. స్టోరేజ్ వాటర్ కారణంగా ఎద్దండి గ్రామ రైతుల పంట పొలాలు నీటమునగడం జరిగిందని, ఇది ప్రాజెక్టు ఇంజనీర్లు, రూపకల్పన చేసిన అధికారుల నిర్లక్ష్యమే కాకుండా ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. గేట్ నెంబర్ 52 నుంచి వెళ్లాల్సిన నీరు గంగనాల కాల్వకు అడ్డుగా ప్రాజెక్టులో అవసరం లేని చెత్త, అడ్డంకులు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు చేరాల్సిన నీరు తిరిగి గంగలోకి వెళ్లిపోతోందని ఆరోపించారు. దీంతో స్టోరేజ్ నీరు మాత్రమే కాకుండా రావాల్సిన నీళ్లు కూడా అందడం లేదని అన్నారు. గంగనాల కాల్వ ద్వారా వేములకుర్తి, యామాపూర్, ఫకీర్ కొండాపూర్, మొగిలిపేట్, ఓబులాపూర్, మల్లాపూర్ ఉత్తరభాగం, సంగం శ్రీరాంపూర్, దామరాజుపల్లి, వాల్గొండ వరకు నీరు వెళ్లాల్సి ఉండగా, చెత్తాచెదారం అడ్డుగా ఉండటం వల్ల కాల్వలు పూర్తిగా నిర్వీర్యమయ్యాయని తెలిపారు. ప్రాజెక్టు ద్వారా 8 వేల ఎకరాలకు నీరు చేరాల్సి ఉండగా, ప్రస్తుతం కనీసం 800 ఎకరాలకు కూడా నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు "తల లేనివాడు శంకుస్థాపన చేస్తే, తోక లేనివాడు ప్రారంభోత్సవం చేసినట్టుగా ఉంది" అంటూ ఆయన వ్యంగ్య వ్యాఖ్యలు చేశారు. తక్షణమే సదర్‌మట్ బ్యారేజ్ పేరును మూలరాంపూర్–పొన్కల్ ప్రాజెక్ట్ లేదా మూలరాంపూర్–పొన్కల్ సదర్‌మట్ ప్రాజెక్టుగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రెస్‌మీట్‌లో జిల్లా కార్యదర్శి పి.సు. రాజేందర్, జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, అక్కపల్లి జలేందర్, అలాగే ఇబ్రహీంపట్నం బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బంగారు పతకం సాధించిన డేవిడ్ ఆస్టిన్ పాల్



**నేటి సాక్షి-మేడిపల్లి:** తేదీ 18 /01/ 2026 ఆదివారం 11వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ లో ఆదిలాబాద్ జిల్లా పట్టణంలో ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ లో పోరుమళ్ళ గ్రామానికి చెందిన సన్రైజర్స్ స్కూల్ విద్యార్థి డేవిడ్ ఆస్టిన్ పాల్,అండర్ 8 విభాగంలో స్టాండింగ్ లాంగ్ జంప్ లో బంగారు పతకం సాధించడం జరిగింది జగిత్యాల జిల్లా తరపున బంగారు పతకం సాధించిన విద్యార్థిని వేములవాడ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి డాక్టర్ వికాస్ రావు, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి క్యాతం దశరథరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సురేష్, భీమారం బిజెపి మండల అధ్యక్షులు నాగం శివకుమార్, మాజీ సర్పంచ్ తౌటి తిరుపతిరెడ్డి, గ్రామ సర్పంచ్ గుయ్య అంజన్న, ఎస్ఎన్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపాల్ ఎడ్వర్డ్ జోయల్, పిఈటి దిలీప్, గ్రామానికి జిల్లాకు బంగారు పతకం సాధించడం గర్వకారణమని భవిష్యత్తులో మిగతా పిల్లలు దీన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇలాంటి పథకాలు మరెన్నో సాధించాలని పేర్కొన్నారు బంగారు పతకాన్ని సాధించిన విద్యార్థిని ఘనంగా సన్మానించారు.

# మోహిత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- తుది తీర్పు వచ్చే వరకు ముందస్తు బెయిల్ ఖరారు!

**నేటి సాక్షి తిరుపతి:** ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసు విచారణలో జాప్యం చేస్తున్న ప్రాసిక్యూషన్ తీరుపై అత్యున్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, గతంలో ఇచ్చిన మధ్యంతర ముందస్తు బెయిల్ ఉత్తర్వులను ఖరారు చేసింది. కేసులో తగినంత మెరిట్ లేదని, కేవలం విచారణను కాలయాపన చేసేందుకే ప్రాసిక్యూషన్ పదేపదే సమయం కోరుతోందని ధర్మాసనం మండిపడింది. దీంతో ఈ కేసులో తుది తీర్పు వెలువడే వరకు మోహిత్ రెడ్డికి అరెస్ట్ నుండి పూర్తి రక్షణ లభించింది.

### ప్రాసిక్యూషన్ తీరుపై సుప్రీంకోర్టు సీరియస్

ఈ కేసు విచారణ సందర్భంగా ప్రాసిక్యూషన్ తీరును సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. ఇప్పటికే సమాధానం దాఖలు చేయడానికి నెలల తరబడి సమయం తీసుకున్న ప్రాసిక్యూషన్, ఇప్పుడు అదనంగా మరో మూడు నెలల సమయం కోరడంపై కోర్టు అసహనం వ్యక్తం చేసింది. కౌంటర్ దాఖలు చేసిన తర్వాత కూడా "ఇంకా పరిశీలించాల్సిన అంశాలు ఉన్నాయి" అని చెప్పడం విచారణను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేయడమేనని ధర్మాసనం అభిప్రాయపడింది. "మైదానంలో క్రీడాకారుడు ఎలాగైతే ఆటను సాగదీయాలని చూస్తాడో, ఇక్కడ ప్రాసిక్యూషన్ కూడా అదే పద్ధతిని అవలంబిస్తోంది" అని న్యాయస్థానం ఘాటుగా వ్యాఖ్యానించింది.

### తుది తీర్పు వరకు అరెస్ట్ లేదు

మోహిత్ రెడ్డి దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. తదుపరి విచారణను రెగ్యులర్ కోర్సులో లిస్ట్ చేయాలని ఆదేశించింది. సాధారణంగా ఇటువంటి కేసులు తుది విచారణకు రావడానికి ఏడాది లేదా అంతకంటే ఎక్కువ సమయం పడుతుంది. అప్పటి వరకు మోహిత్ రెడ్డికి గతంలో మంజూరైన ముందస్తు బెయిల్ నిబంధనలే



కొనసాగుతాయి. తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇప్పటికే ఇదే కేసులో విచారణ ఎదుర్కొంటుండగా, కుమారుడు మోహిత్ రెడ్డికి సుప్రీంకోర్టులో లభించిన ఈ ఊరట ఆ కుటుంబానికి మరియు వైసీపీ శ్రేణులకు పెద్ద ఊరటగా మారింది.

# బస్టాండ్‌లో కనీస వసతులు కల్పించాలి




- పని చేయని సీసీ కెమెరాలు ది
- బూజు పట్టిన మరుగుదొడ్లు
- నిత్యం పోలీసులను నియమించాలి
- సీపీఎం నాయకుల డిమాండ్

**నేటి సాక్షి। వికారాబాద్:** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని సీపీఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బస్టాండ్‌లో నిత్యం దొంగతనాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బస్టాండ్‌ను సందర్శించిన సీపీఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి మహిపాల్ ప్రయాణికులు, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ వికారాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లో త్రాగునీరు సౌకర్యం పూర్తిగా లేకపోవడం, మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటం, ఉన్న సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇటీవల మూడు రోజుల క్రితం పెద్దేముల్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తుల నుంచి బస్సు ఎక్కే సమయంలో రెండు నర తులాల బంగారు పుస్తెలు దొంగతనం జరిగిన ఘటనను వారు గుర్తు చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, బస్టాండ్‌లోని సీసీ కెమెరాలు పనిచేయకపోవడం వల్ల నిందితులను గుర్తించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. బస్టాండ్‌కు రోజూ అనేక గ్రామాల నుంచి ప్రయాణికులు, విద్యార్థులు, విద్యార్థినులు రాకపోకలు సాగిస్తారని, ఈ నేపథ్యంలో ఆకతాయిల వేధింపులు, దొంగతనాలను అరికట్టేందుకు బస్టాండ్ నలుమూలలా అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే నిత్యం ఇద్దరు పోలీస్ కానిస్టేబుళ్లను విధుల్లో నియమించాలని డిమాండ్ చేశారు. ప్రయాణికులకు మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలి, మరుగుదొడ్లను శుభ్రపరచి వినియోగానికి అనుకూలంగా మార్చాలి అని కోరారు. స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే బస్టాండ్‌లో కనీస సౌకర్యాలు లేకపోవడం దుర్మార్గమని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ ఆర్టీసీ బస్టాండ్ కంట్రోల్ రూమ్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వికారాబాద్ ఆర్టీసీ డీఎంకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్, స్పీకర్, ముఖ్యమంత్రి, ఆర్టీసీ డీఎం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే స్పీకర్ నివాసం ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రామకృష్ణ, సుదర్శన్, నవీన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్, బిచ్చయ్య, పక్కిరియ్య, ప్రయాణికులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

- టిడిపి నాయకులు లక్ష్మీకాంతరెడ్డి, కంభం మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**నేటి సాక్షి పాములపాడు:** పాములపాడు మండలంలోని వేంపెంట గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి, యుగపురుషుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని సింగిల్ విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, టిడిపి మండల బీసీ సెల్ అధ్యక్షుడు కంభం మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీకాంతరెడ్డి, కంభం మోహన్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు సినిమాల్లో యుగపురుషుడిగా, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు."ఎన్టీఆర్ అనేది ఒక పేరు కాదూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఒక ప్రభంజనం" అని పేర్కొన్నారు. వెండితెరపై రారాజుగా వెలుగొందిన ఆయన, రాజకీయాల్లోనూ సంచలనం సృష్టించి ఘన మెజారిటీతో ముఖ్యమంత్రిగా గెలిచి, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని విశ్వస్థాయికి తీసుకెళ్లారని అన్నారు. తెలుగుదనానికి ప్రతిరూపంగా నిలిచిన ఎన్టీఆర్, సామాజిక న్యాయం, ప్రజాసంక్షేమం, తెలుగుజాతి ఆత్మగౌరవం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీని నిర్మించారని గుర్తు చేశారు. "సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు" అనే నినాదాన్ని ఆచరణలో పెట్టిన మహానాయకుడు ఎన్టీఆర్ అని ప్రశంసించారు.కోట్లాది హృదయాల్లో కొలువైన ఎన్టీఆర్ మనందరికీ నిత్యస్ఫూర్తి, ఆదర్శప్రాయుడని పేర్కొంటూ, ఆయన అడుగుజాడల్లో నడుచుకుంటూ ప్రజల కోసం నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మూల లేనిన్ బాబు, బాలస్వామి, శంకర్, రాముల నాయక్, చిన్నదరగయ్య, రామ్మోహన్ రెడ్డి, జనార్ధన్ నాయక్, స్వామినాయుడు, గోపాలయ్య, గొల్ల బుజ్జి, బోయ జనార్దన్, సామన్న నాయక్, డాక్టర్ నరసింహుడు, వెంకటరాముడు, రాంబాబు నాయక్ తదితరులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ




- సింగపూర్ నాగేష్ తరపున విడుదల చేసిన మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ

**నేటి సాక్షి। పాములపాడు:** పాములపాడు మండలంలోని వేంపెంట గ్రామంలో, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు తరపున మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ తెలుగు దినపత్రిక క్యాలెండర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ డీసీ ఆల్ఫ్రెడ్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, వేమారెడ్డి, టేకూరి భాస్కర్, బోనాల భాస్కర్, మద్దూరు ప్రసాద్, రత్నాకర్, మహానంది, నాగేశ్వర నాయక్, కిరణ్, జనసేన శేషు, శ్రీధర్, తాటిపాటి నాయుడు, బోనపల్లె సురేష్, మొగిలి శ్రీను, పక్కిరయ్య, చిన్న హుసన్నయ్య, సుబ్బారాయుడు, హుస్సేన్ భాష తదితరులు పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ టేకూరి రామసుబ్బమ్మ వ్యాఖ్యలు: రామసుబ్బమ్మ మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం రాకముందు వార్తాపత్రికలు మారుమూల ప్రాంతాల నుంచి ప్రపంచ దేశాల వరకు సమాచారాన్ని ప్రజలకు చేరవేసాయని గుర్తు చేశారు.

దేవరాష్ట్ర స్వాతంత్ర ఉద్యమంలో కూడా వార్తాపత్రికలు ప్రముఖ పాత్ర పోషించాయని, ప్రతి వ్యక్తి గొప్ప స్థాయికి చేరాలంటే పత్రికలు కీలకమైన సాధనం అని తెలిపారు.

అన్యాయాలు, అక్రమాలు, విపత్తులు ఏ చోటైనా జరుగుతూనే ఉంటే, వాటి గురించి ప్రజలకు తెలుసుకునే విధానం వార్తా పత్రికల ద్వారా మాత్రమే సాధ్యమని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ వార్తాపత్రికలను ఆదరించవలసిన అవసరాన్ని, అవి మన అభివృద్ధికి పూల బాటలు వేస్తాయని రామసుబ్బమ్మ జోరుగా పాఠపెడుతూ స్పష్టం చేశారు.

# మండల ఫోరం అధ్యక్షుడిగా గండి నారాయణ..



సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు గండి నారాయణ..



ఉప అధ్యక్షుడు..భూక్యా జవహర్ లాల్ నాయక్

**నేటి సాక్షి రుద్రంగి : ( కోక్కుల వంశీ )** రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల సర్పంచుల ఫోరం నూతన కార్యవర్గం ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. మండలకేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ఆవరణలో పట్టణంలో సర్పంచ్ లందరి సమక్షంలో ఈ ఎన్నిక నిర్వహించబడింది. రుద్రంగి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా గండి నారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా భూక్యా జవహర్ లాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ కిషన్, కోశాధికారిగా గూగులోత్ మంజుల -రాజు నాయక్, గూగులోత్ సింధూజ గంగాధర్, గుగులోత్ మంజుల రాజు నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గండి నారాయణ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి మండల సర్పంచ్‌ల ఫోరం బాధ్యతలను అప్పగించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గ్రామాల అభివృద్ధికి వినియోగించేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. సర్పంచ్‌లకు ఎటువంటి సమస్యలు వచ్చినా ముందుండి పోరాడతానని హామీ ఇచ్చారు. సర్పంచ్ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు.

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్.



**నేటి సాక్షి వికారాబాద్:** బీఆర్ఎస్ పార్టీ జెండాలను కూల్చివేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై వికారాబాద్ జిల్లాలో రాజకీయ సెగలు రేగుతున్నాయి. సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌హొ సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు.ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి, ప్రతిపక్ష పార్టీ జెండాలను తొలగించాలని పిలుపునివ్వడం అత్యంత దారుణమని ఇది ప్రజాస్వామ్య విలువలను కాలరాయడమేనని, అధికార మదంతో రేవంత్ రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రసంగిస్తున్న సీఎంపై తక్షణమేహొచర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ బి సి పట్టణ అధ్యక్షులు కిషోర్, దారు మండల మాజీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, ఎస్టీ సెల్ అధ్యక్షులు దేవేందర్ నాయక్, టౌన్ అధ్యక్షులు సుభాన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అనంతయ్య, మాజీ ఎంపిటిసి యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగులకు జీపీఎఫ్ డబ్బులు చెల్లించాలి



**నేటి సాక్షి, కరీంనగర్:** విశ్రాంత ఉద్యోగులకు జీపీఎఫ్ ఫైనల్ పేమెంట్ త్వరితగతిన చెల్లించాలని ఎస్టీయూ నాయకులు జిల్లా ట్రెజరీ అధికారి నాగరాజును కోరారు. ఈమేరకు సోమవారం ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్‌కుమార్ డీటీఓను కలిసి విన్నవించారు. అలాగే కులగణన సర్వేలో పాల్గొన్న సిబ్బంది డబ్బులు కూడా సకాలంలో చెల్లించాలని వారు కోరారు.